

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :175 | శుక్రవారం అక్టోబర్ 16, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- సింగిల్ విండో ద్వారా అనుమతులు..
- భూమి, విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తాం
- పారిశ్రామికవేత్తలకు గార్డియన్‌గా ఉంటాను
- రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములుగా నిలవాలి
- సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భరోసా
- సమాఖ్య గ్లోబల్ బిజినెస్ మీట్--2026లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



అనుకూలమైన గమ్యస్థానం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలి" అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్‌కు తాను గార్డియన్‌గా వ్యవహరిస్తానని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడే పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

హైటెక్స్‌లో నిర్వహించిన సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్ గ్లోబల్ బిజినెస్ మీట్--2026లో ఆయన మాట్లాడుతూ, సంపద సృష్టికర్తలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.

"తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి.. మీ అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుంది. పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో అనుమతులు, భూమి, విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తాం. హైదరాబాద్ పెట్టుబడులకు అత్యంత సురక్షితమైన, పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను సింగిల్ విండో విధానం ద్వారా అందించడంతోపాటు, పారిశ్రామిక పార్కుల ద్వారా భూమి, అవసరమైన విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. శాంతిభద్రతలు, మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, అనుకూలమైన వ్యాపార వాతావరణం హైదరాబాద్‌ను పెట్టుబడులకు అత్యంత అనువైన గమ్యస్థానంగా నిలుపుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు అనేక అనుకూలతలు ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి వివరించారు.

2లో

నక్సల్ హింస బాధితులకు గౌరవప్రదమైన జీవితం

- నక్సల్ హింస బాధితులకు గౌరవప్రదమైన జీవితం కల్పిస్తాం దివ్యాంగుల పునరావాసానికి కేంద్రం అండగా ఉంటుంది బస్తర్‌లో 200కుపైగా భద్రతా శిబిరాలు సేవా కేంద్రాలుగా మార్పు: అమిత్ షా



సుప్రీం వరకు పాదయాత్రలా..

వెంటనే సమాధానం చెప్పండి

రాహుల్ గాంధీపై కోర్టు ఆగ్రహం



సింగరేణిని భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



దేశ రాజకీయాల్లో మార్పులు వస్తున్నాయని.. ఈ మార్పులే రాహుల్ గాంధీని ప్రధాని చేస్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పైన మండిపడ్డారు సింగరేణిని రేవంత్ రెడ్డి ప్రైవేటీకరణ చేస్తారన్న కేటీఆర్ ఆరోపణలపై మంత్రి తీవ్రంగా స్పందించారు. సింగరేణిని భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్ పార్టీనేనని.. తప్పులన్నీ వాళ్లు చేసి, వాటిని తమపై రుద్దాలని ప్రయత్నిస్తున్నారని పొంగులేటి విమర్శించారు. సింగరేణిలో 18 గనులు మూతపడడానికి కారణమైన బీఆర్ఎస్.. ఇప్పుడు మొసలికన్నీరు పెట్టుకుంటోందని విమర్శించారు.

సరస్ మేళా..

మార్కెట్ ఏర్పాటుకు అవకాశం

- ముర్ము జీవితం ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తి: చంద్రబాబు.
- మహిళలు ఉన్నత శిఖరాలు అధిరోహించగలరు.
- విజయవాడలో జాతీయ సరస్ మేళా ప్రారంభం.
- గ్రామీణ మహిళల ఆదాయం పెంచడమే లక్ష్యం.
- పొదుపు సంఘాలు అంతర్జాతీయ బ్రాండ్లుగా ఎదగాలి.



విజయవాడలో జాతీయ సరస్ మేళా.. ప్రారంభించిన రాష్ట్రపతి



'రూ.3 వేల కోట్ల విదేశీ బొగ్గు స్కామ్ ఆపాలి'..

సీఎంకు కేటీఆర్ బహిరంగ లేఖ



- రూ.3 వేల కోట్ల బొగ్గు కుంభకోణాన్ని ఆపాలి: కేటీఆర్.
- సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ.
- భోత్రా లాజిస్టిక్స్‌తో ఒప్పందాలపై ప్రశ్నలు.
- సింగరేణి ఒప్పందాలు బయటపెట్టాలని డిమాండ్.
- కుంభకోణంపై స్వతంత్ర సంస్థతో విచారణ జరపాలి.

'సింగరేణి'ని ప్రైవేటీకరణ చేయబోం.. చేయబోనివ్వం: మంత్రి శ్రీధర్‌బాబు



»సింగరేణిపై బీఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారు:
»సింగరేణికి బీఆర్ఎస్ ప్రభుత్వం బకాయిలు పెట్టింది.
»సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదు.
»కార్మికుల సంక్షేమంపై బీఆర్ఎస్‌కు మాట్లాడే హక్కు లేదు.
»యాదాద్రి పవర్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో నడిపిస్తాం.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం అక్టోబర్ 16, 2026

సంపాదకీయం

మోదీపై బద్ధ వ్యతిరేకత ఇంకా రాలేదు!

తరువాత ఏమిటి? నిరసనల వెల్లువలో ఉన్న మనం ఇకపై ఏం చేయాలి? బెంగాలీ మార్కెట్‌లో కూర్చుని, ఏమంత రుచిగా లేని కాఫీ తాగుతూ నాలో నేను నిశితంగా, లోతుగా తర్కించుకున్నాను. ఈ ప్రశ్న అడిగేందుకు ఇది సందర్భోచిత సమయం కూడా. అక్టోబర్ 12న డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా వర్ధంతి. ఆయన చెప్పిన ఒక సత్యాన్ని మనం విస్మరించకూడదు. అదేమిటంటే 'ఒక సజీవ ప్రజా సమూహం ఐదు సంవత్సరాలు వేచి ఉండదు' అని. పోలీసులు గత పదిరోజులలో ఐదుసార్లు నన్ను నిర్బంధించారు-- పట్టుకున్నారు, లాక్కెళ్లారు, నెట్టివేశారు, పోలీస్‌వ్యాన్‌లోకి విసిరివేశారు. ఎందుకు? భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలిపినందుకు!

సుప్రీంకోర్టు దాకా సాగిన నిరసన ప్రదర్శనలో పాల్గొని మేము వెనక్కు వచ్చి బెంగాలీ మార్కెట్‌లో కూర్చుని కాఫీ సేవనంలో సేదతీరిన సందర్భమది. న్యాయ వ్యవస్థకు వ్యతిరేకంగా నిర్వహించిన నిరసన కాదు అది. న్యాయస్థానాలపై ఒత్తిడి చేసే ప్రయత్నం కూడా ఎంతమాత్రం కాదది. గత వారాంతంలో ఢిల్లీ వీధులలో అభాసుపాలైన సుప్రీంకోర్టు గౌరవాన్ని ఉద్ధరించేందుకు జరిగిన ప్రయత్నమే ఆ నిరసన ప్రదర్శన. అడుగడుగునా కర్ఫ్యూ అమల్లో ఉన్న జాతీయ రాజధానిలో శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ఈ దేశ పౌరులుగా మాకు హక్కు ఉన్నదనే సత్యాన్ని చాటి చెప్పేందుకు నిర్వహించిన నిరసన అది. ఎటువంటి క్షణమది? ఒక భీతావహ పరిస్థితిని మేము చవి చూశాము.

సరే, తదుపరి చర్య ఎలా ఉండాలి? సీఈసీ వ్యతిరేక ఉద్యమం విస్తరించాల్సి ఉన్నది-- భౌగోళికంగా, సామాజికంగా. ఆసేతుహిమాచలం అన్ని ప్రాంతాలకు ఈ ఉద్యమాగ్ని వ్యాపించాలి. సమస్త సామాజిక శ్రేణులూ ఈ ఉద్యమంలో పాలుపంచుకోవాలి. వీధులలో రోజూ యథావిధిగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తూ కొన్ని కొత్త కార్యాచరణ పద్ధతులను రూపొందించుకోవాలి. వ్యవస్థాగతంగా ఒత్తిళ్లు తీసుకువచ్చేందుకు తోడ్పడే అంశాలను గుర్తించాలి. ఉపయోగించుకోవాలి. నిరసన వ్యూహమూ, ఎత్తుగడలు రూపొందించుకుంటూ గమ్యమూ, దాన్ని చేరే మార్గాన్ని అర్థం చేసుకోవడం లక్ష్య సాధనకు విశేషంగా తోడ్పడగలదు.

రాజనీతి శాస్త్రవేత్త సుహాస్ పల్షీకర్ ప్రస్తుత నిరసనలను 'పునర్ ప్రజాస్వామ్యీకరణ'గా అభివర్ణించారు. నిర్వీర్యమైన పలు రాజ్యాంగ వ్యవస్థలను పునరుద్ధరించేందుకు అదొక మార్గమని ఆయన పేర్కొన్నారు. 2014లో ప్రారంభమైన (నేను తరచూ పేర్కొనే) 'ప్రజాస్వామ్యాన్ని స్వాధీనం చేసుకోవడం' అనే దుష్ట ప్రక్రియ పర్యవసానాలే మన రాజ్యాంగ వ్యవస్థల వైఫల్యాలు. చిత్రమేమిటంటే 'ప్రజాస్వామ్యాన్ని స్వాధీనం చేసుకోవడం' అనేది పూర్తిగా ప్రజాస్వామిక పద్ధతులలోనే జరిగింది. ఇందుకొక కీలక ఉపకరణం 'ఎన్నికలపై గుత్తాధిపత్యాన్ని సాధించడం'. ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించి కొత్త నిబంధనలతో ఎన్నికల సంఘం తమకు అనుకూలంగా వ్యవహరించేలా చేసుకోవడం సంభవించింది. సరే, దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీని దుర్వినియోగపరచడం ఉండనే ఉంది. తుదకు ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్), నియోజకవర్గాల పునర్విభజన, ఒక దేశం--ఒకే ఎన్నిక మొదలైన వాటితో ఎన్నికల వ్యవస్థను ఎటువంటి మినహాయింపు లేకుండా స్వాయత్తం చేసుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. భారతీయ జనతా పార్టీకి శాశ్వత మెజారిటీ లభించేలా చేసేందుకే ఇవన్నీ జరుగుతున్నాయి. ఇదిగో ఈ దుర్మార్గ, రాజ్యాంగ విరుద్ధ పన్నాగాలకు వ్యతిరేకంగానే ప్రస్తుత నిరసనలు ప్రజ్వరిల్లాయి.

ఎన్నికల సమగ్రత పునరుద్ధరణకే ఈ నిరసనలు. ఎన్నికల ప్రక్రియ న్యాయబద్ధంగా అమలు కావాలన్నదే వాటి ఏకైక లక్ష్యం. నిరసనకారులకు ఉమ్మడిగా ఒక అధికారిక ప్రణాళిక లేకపోయినప్పటికీ మూడు డిమాండ్ల విషయంలో వారి మధ్య పూర్తి ఏకీభావం ఉన్నది. వాటిలో మొదటిది-- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా లేదా అభిశంసన. భారత ఎన్నికల సంఘం పనితీరు రాజ్యాంగబద్ధంగా ఉండేలా చేసి, దాని విశ్వసనీయతను పునరుద్ధరించే దిశగా ఇదొక ప్రతీకాత్మక చర్య. రెండవది-- 'సర్' ఉపసంహరణ. తద్వారా, ప్రజాస్వామ్య చరిత్రలో అతిపెద్ద ఓట్ల తొలగింపును నిరర్థకం చేయడం. మూడవది-- ఎన్నికల సంఘం కమిషనర్లుగా ఎవరినైనా నియమించేందుకు అధికారంలో ఉన్న ప్రభుత్వానికి నిర్నిబంధ అధికారాలను ఇచ్చిన 'ఎన్నికల కమిషనర్లు (నియామకం, సేవా నిబంధనలు, పదవీ కాలం) చట్టం--2023' రద్దు.

ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయబద్ధంగా జరగాలన్న ఆకాంక్షే ఈ డిమాండ్లకు ప్రాథమిక ప్రేరణ. కనీసం, 2014లో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చిన ఎన్నికల మాదిరిగా భారత పార్లమెంటరీ, అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయవిహితంగా జరగాలని 'సర్' వ్యతిరేక ఆందోళనకారులు ఆశిస్తున్నారు. అంతకు తక్కువగా ఏదీ వారికి ఆమోదయోగ్యం కాదు, కాబోదు.

ఈ నిరసనలు ఎన్నికల సమగ్రత పునరుద్ధరణకే గానీ 'పాలన మార్పు' (రెజిమ్ ఛేంజ్) కోసం కాదనే వాస్తవాన్ని గుర్తించాలి. నిరసనల వెనుక ఉన్న వివిధ శక్తులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెన్వెంటనే దిగిపోవాలని కోరుకుంటూ ఉండవచ్చుగానీ సామాన్య పౌరులను అసంఖ్యాకంగా వీధులలోకి తీసుకువచ్చింది మోదీ పట్ల బద్ధ వ్యతిరేకత కానేకాదు. ఇంతవరకు అటువంటి వ్యతిరేక భావం ప్రజల్లో లేదు. ప్రజాస్వామికంగా, శాంతియుతంగా అధికార బదిలీకి వెసులుబాటు నిచ్చే న్యాయబద్ధమైన వ్యవస్థ పునరుద్ధరణ లక్ష్యమే సామాన్యులను ఆందోళనా పథంలోకి నడిపిస్తోంది. ఇప్పటికైతే ఇదే సత్యం. వారి లక్ష్యం ప్రజాస్వామికమైనది. అది నెరవేరి తీరాలి. అది నెరవేరేందుకు దోహదం చేసే మార్గాలు అన్నీ మూసుకుపోతే జరిగేదేమిటి? ప్రస్తుత ఆందోళనలు పాలన మార్పునకై ప్రజా తిరుగుబాటుగా పరిణమిస్తాయి. అదే సంభవిస్తే పౌరులు, వ్యవస్థలు భారీ మూల్యం చెల్లించవలసిరావడం అనివార్యమవుతుంది. ఇటువంటి స్థితిని ఊహించడమే భీతావహం గొల్పుతోంది.

నిరసనలను ముందుకు తీసుకుపోయేందుకు ప్రజాస్వామిక శక్తుల, మరింత స్పష్టంగా చెప్పాలంటే ఈ ఆందోళనలలో పాల్గొంటున్న శక్తుల పునర్వ్యవస్థీకరణ ఎంతైనా అవసరం. ఇప్పటివరకు ఈ నిరసనలు 'స్వతస్సిద్ధ సమన్వయం'కు ఒక ప్రామాణిక ఉదాహరణగా ఉన్నాయి. ఒక ప్రధాన వ్యక్తి లేదా సంస్థ ఆదేశం లేదా కీలక సమన్వయం లేకుండానే క్రమబద్ధమైన సామూహిక కార్యాచరణగా ఈ నిరసనలు అయత్నకృతంగా రూపుదాల్చాయి. నిరసనలలో పాలుపంచుకుంటున్న భిన్న శక్తులు పరస్పరం ప్రతిస్పందించుకుంటున్నప్పుడు వారి కార్యాచరణలు ఎటువంటి ఉద్దేశపూర్వక ప్రణాళిక లేకుండానే ఏకీకృతమవుతాయి. 'బాధ్యతాయుత పౌరులు' (ఈ వ్యాసకర్త కూడా వీరిలో ఒకరు) ఇచ్చిన పిలుపూ ఆందోళనా శక్తుల స్వతస్సిద్ధ సమన్వయానికి దారితీసింది. మా పిలుపుతో అక్టోబర్ 2 నుంచి 4 వరకు ప్రజలు వీధులలోకి వచ్చి ఉవ్వెత్తున నిరసన తెలిపారు. అక్టోబర్ 10న జరిగిన ఆందోళనలకు సీజేపీ పిలుపునిచ్చింది. ఇండియా కూటమి భాగస్వామ్యపక్షాలు అక్టోబర్ 6 నుంచి 12 దాకా ప్రతిరోజూ ఆందోళనలు నిర్వహించాయి. ఇవేవీ సమన్వయ నిర్ణయాలతో జరిగినవి కావు. అయితే వాటన్నిటి ఉమ్మడి ఫలితం ఒక వాద్య సమ్మేళనం ప్రభావాన్ని లేదా ఒక రిలే రేస్‌ను తలపించాయి. ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతను ఒక విలక్షణ సామూహిక స్ఫూర్తితో నిర్వహించారు. నిరసనకారుల డిమాండ్లను కించిత్ కూడా అంగీకరించకూడదని ప్రభుత్వం నిర్ణయించుకుంటే ఆందోళనకారులు తమ ప్రయత్నాలను మరింతగా సమన్వయం చేసుకునే మార్గాన్ని కనుగొనాలి. సీజేపీ, ఇండియా కూటమి, విద్యార్థి, యువజన సంఘాలు, పౌర సమాజ సంస్థలు ఒకే ఛత్రం కిందకు రాకపోవచ్చు, రావాల్సిన అవసరం కూడా లేదు. అయితే అవి పరస్పర విరుద్ధ లక్ష్యాలతో పనిచేయకుండా ఉండాలి. తమ శక్తి సామర్థ్యాలను ఎట్టి పరిస్థితులలోను ఒకరు మరొకరికి వ్యతిరేకంగా ఉపయోగించకూడదు. ఈ విషయంలో అందరూ అత్యంత జాగ్రత్తగా ఉండాలి. ఉంటారని నమ్మేందుకు ఆస్కారం నిండుగా ఉన్నది. ఇందుకు కారకుడు రాహుల్‌గాంధీ. ఆందోళనలు వేర్వేరుగా లేదా సమాంతరంగా జరగవని, అన్నీ ఒకే ఆందోళనగా జరుగుతాయని ఆయన స్పష్టంగా చెప్పారు. మరో ముఖ్యమైన విషయమేమిటంటే ఈ ఉద్యమంలో పాలుపంచుకుంటున్న విభిన్నశక్తులు అన్నిటిలోనూ ఈసారి ఒక మౌలిక మార్పు చోటుచేసుకున్నది. ఇది ఆ శక్తుల పునర్వ్యవస్థీకరణను సుసాధ్యం చేయగలుగుతుంది. ఈ పునర్వ్యవస్థీకరణ సుసాధ్యమవడం పైనే ఈ ఉద్యమ విజయం ఆధారపడి ఉన్నది. తమకు తాముగా సుసంఘటితమైన నిరసనకారుల (గత జూలైలో నీట్ ప్రశ్నపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా ఉద్యమించినవారు) శక్తి సామర్థ్యాలు ప్రస్తుత ఉద్యమ సాఫల్యతకు చాలా కీలకం. ఈ యువ నిరసనకారులు ఏ సంస్థకూ నిబద్ధమైనవారు కారు.

ఎడిటర్ చైతన్య

నక్సల్ హింస బాధితులకు గౌరవప్రదమైన జీవితం

మొదటిపేజీ తరువాయి

నక్సల్ హింసతో గాయపడిన బాధితులకు పునరావాసం కల్పించి, గౌరవప్రదంగా జీవించేలా చేయడం ప్రభుత్వ బాధ్యతని కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా అన్నారు. దివ్యాంగులు, హింస బాధితుల జీవితాల్లో కొత్త ఆశలు నింపేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ప్రజాసేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లో దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నక్సల్ హింస కారణంగా దివ్యాంగులైన వారు కూడా లబ్ధి పొందుతున్నారని తెలిపారు.అక్టోబర్ 5 నుంచి 7 వరకు జగదల్‌పూర్‌లో నిర్వహించిన శిబిరం ద్వారా 3,600 మందికిపైగా దివ్యాంగులకు ప్రయోజనం చేకూరిందని షా వివరించారు. వీరిలో బస్తర్ ప్రాంతానికి చెందినవారే 1,570 మందికిపైగా ఉన్నారని, ఈ సంఖ్య ఆ ప్రాంతం అనుభవించిన బాధను తెలియజేస్తోందన్నారు. ఐదు దశాబ్దాల నక్సల్ హింస పేద ఆదివాసీ కుటుంబాలకు తీవ్ర వేదన మిగిల్చిందని పేర్కొన్నారు.రాజకీయ లక్ష్యాల కోసం ఐఈడీ పేలుళ్లతో అమాయకులను దివ్యాంగులుగా మార్చడం తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘన అని విమర్శించారు. దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించామని పేర్కొన్న ఆయన.. దాని కారణంగా ప్రజలకు మిగిలిన గాయాలను మాన్పడం కూడా అంతే అవసరమని అన్నారు. బాధితులు తిరిగి తమ కాళ్లపై నిలబడేలా అవకాశాలు కల్పించాలని పిలుపునిచ్చారు.వీల్‌చైర్లు, ట్రైసైకిళ్లు, ఊతకర్రలు, వినికిడి పరికరాలు, స్మార్ట్ చేతికర్రలు, కృత్రిమ అవయవాలు అందించడం ద్వారా దివ్యాంగుల రోజువారీ జీవితాన్ని సులభతరం చేయవచ్చని తెలిపారు. ఈ కృషిలో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, జైపూర్‌కు చెందిన భగవాన్ మహావీర్ వికలాంగ్ సహాయతా సమితి, భారతీయ జైన్ సంఘటన తదితర సంస్థల భాగస్వామ్యాన్ని అభినందించారు.బస్తర్ ఒలింపిక్స్, బస్తర్ పండుమ్, నియద్ నెల్లనార్, ముఖ్యమంత్రి సామూహిక బస్సు పథకం వంటి కార్యక్రమాలతో ఆ ప్రాంతంలో కొత్త ఉత్సాహం నెలకొంటోందని షా అన్నారు. ఒకప్పుడు కాల్పులు, పేలుళ్లతో భయానక వాతావరణం నెలకొన్న ప్రాంతంలో ఇప్పుడు వేలాది మంది యువత క్రీడల్లో పాల్గొంటూ తమ సంప్రదాయాలను పరిరక్షిస్తున్నారని చెప్పారు. బస్తర్ పండుమ్ ద్వారా ఆదివాసీ కళలు, సంస్కృతి పునరుజ్జీవానికి కృషి జరుగుతోందన్నారు.సుమారు 8,526 మంది నక్సలైట్లు లొంగిపోయారని, గతంలో బ్యాంకు ఖాతాలు లేని వారిలో 7,328 మందికి ఖాతాలు తెరిచినట్లు తెలిపారు. పునరావాస చర్యల్లో భాగంగా 455 మందికి ఉద్యోగాలు, 129 మందికి భూములు కేటాయించినట్లు చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 4,014 మందికి ఇళ్లు అందాయని, 2,308 మందికిపైగా ఆదివాసీలకు నైపుణ్య శిక్షణ కల్పించినట్లు వివరించారు.ప్రాంత అభివృద్ధిలో భాగంగా 6,763 కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని, 2,808 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందించామని తెలిపారు. కొత్తగా 372 రహదారి పనులు ప్రారంభించగా, 670 చిన్న వంతెనల నిర్మాణం కొనసాగుతోందన్నారు. 48,526 మందికి ఆధార్ కార్డులు జారీ చేసినట్లు వెల్లడించారు.

ఏర్పాటు చేసిన 500కుపైగా భద్రతా శిబిరాల్లో 200కుపైగా శిబిరాలను 'షహీద్ వీర్ గుండాధుర్ సేవా దేరా'లుగా మార్చనున్నట్లు అమిత్ షా ప్రకటించారు. గతంలో భద్రతా బలగాలు ప్రజలకు రక్షణ కల్పించిన ఈ శిబిరాల నుంచే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ప్రజాసేవలు అందిస్తూ అభివృద్ధి చెందిన బస్తర్ నిర్మాణానికి కృషి చేస్తారని పేర్కొన్నారు.

సరస్ మేళా.. మార్కెట్ ఏర్పాటుకు అవకాశం: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

విజయవాడ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం.. ప్రతి ఆడబిడ్డకు ఒక సందేశమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలోని కృష్ణా తీరాన జాతీయ సరస్ మేళాను రాష్ట్రపతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు స్థానికంగా ఏర్పాటుచేసిన సభలో మాట్లాడారు. మహిళలకు సంకల్పం ఉంటే ఎలాంటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహిస్తారని ద్రౌపది ముర్ము నిరూపించారన్నారు. ఇది నారీ శక్తి, నవభారత్ శక్తి, వికసిత్ భారత్‌కు పునాది అని చెప్పారు.సరస్ మేళా గురించి మాట్లాడుతూ.. "ఇది కేవలం మేళా కాదు.. 365 రోజులూ మార్కెట్ ఏర్పాటుకు అవకాశం. గ్రామీణ మహిళల ఆదాయం పెంచడం, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం మేళా లక్ష్యం. కొత్త వ్యాపారాలకు అవకాశాలు సృష్టించాలి. నిన్నటి పొదుపు సంఘాలు.. నేటి వ్యాపార సంస్థలు.. రేపటి అంతర్జాతీయ బ్రాండ్లు కావాలి"అని చంద్రబాబు ఆకాంక్షించారు.

విజయవాడలో జాతీయ సరస్ మేళా.. ప్రారంభించిన రాష్ట్రపతి

మొదటిపేజీ తరువాయి

విజయవాడ: విజయవాడలో జాతీయ సరస్ మేళా-2026 కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరస్ మేళాలో ఏర్పాటు చేసిన స్టాళ్లను రాష్ట్రపతి పరిశీలించారు. స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన సహజ ఉత్పత్తులు, చేనేత వస్తువులు, హ్యాండీక్రాఫ్ట్‌లను వీక్షించారు. ఉత్పత్తుల ప్రత్యేకతలపై డ్వాక్రా మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఓ స్టాల్‌లో చీర కొనుగోలు చేసి డిజిటల్ చెల్లింపులు చేశారు.

'రూ.3 వేల కోట్ల విదేశీ బొగ్గు స్కామ్ ఆపాలి'..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రూ.3 వేల కోట్ల విదేశీ బొగ్గు కుంభకోణం ఆపాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈమేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. "విదేశీ బొగ్గు దిగుమతి ముసుగులో భారీ స్కామ్‌కు కుట్ర జరుగుతోంది. భోత్రా లాజిస్టిక్స్ అనే అనుమానాస్పద కంపెనీతో ముందే సీఎం చీకటి ఒప్పందం చేసుకున్నారు. కృత్రిమ బొగ్గు కొరత, కరెంటు సంక్షోభం సృష్టించి.. ఆ కంపెనీని రంగంలోకి దించారు. భోత్రా లాజిస్టిక్స్‌తో ప్రభుత్వం, సింగరేణి చేసుకున్న ఒప్పందాలను బయటపెట్టాలి. మొత్తం కుంభకోణంపై స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించాలి. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.. ఇటువంటి వ్యవహారాలను అడ్డుకోవాల్సింది పోయి సహకరిస్తున్నారు. కాంగ్రెస్, భాజపా కలిసి చేస్తున్న కుట్రలను చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు" అని కేటీఆర్ పేర్కొన్నారు.

'సింగరేణి'ని ప్రైవేటీకరణ చేయబోం..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: సింగరేణి సంస్థను దెబ్బతీసే విధంగా బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు ఆక్షేపించారు. ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సింగరేణిని కాపాడింది.. గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. గురువారం మంత్రి మీడియాతో మాట్లాడారు. "సింగరేణి సంస్థకు బీఆర్ఎస్ ప్రభుత్వం బకాయిలు పెట్టింది. ఈ సంస్థను కేసీఆర్ కుటుంబసభ్యులు జేబు సంస్థగా మార్చుకున్నారు. బీఆర్ఎస్ పాలనలో సింగరేణి కార్మికులు ఇబ్బంది పడ్డారు. వారి సంక్షేమం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నేతలకు లేదు. సింగరేణి సంస్థను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రసక్తే లేదు. ప్రైవేటీకరణ చేయబోం.. చేయబోనివ్వం. యాదాద్రి పవర్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో నడిపిస్తాం."అని

తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

మొదటిపేజీ తరువాయి

దేశంలో భౌగోళికంగా అనువైన ప్రాంతంలో ఉండటం, పారిశ్రామిక అవసరాలకు తగిన భూమి అందుబాటులో ఉండటం, మెరుగైన మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థల ద్వారా అభివృద్ధి చెందిన నైపుణ్యవంతమైన మానవ వనరులు రాష్ట్రానికి ప్రధాన బలాలని అన్నారు. హైదరాబాద్ వాతావరణం, బహుభాషా సంస్కృతి, వివిధ ప్రాంతాల ప్రజలను ఆదరించే సంప్రదాయం కూడా పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంటాయని చెప్పారు. ప్రాచీన కాలం నుంచి హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపారులను, పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని, మారుతున్న ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం మరిన్ని పెట్టుబడులను తీసుకురావడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని వివరించారు.

మూడు ప్రాంతాలుగా అభివృద్ధి ప్రణాళిక

హైదరాబాద్ పరిసర ప్రాంతాల అభివృద్ధికి కోర్ అర్బన్ రీజియన్ (కోర్), పెరి అర్బన్ రీజియన్ (ప్యూర్), రూరల్ అగ్రికల్చర్ రీజియన్ (రేర్) విధానాల ద్వారా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. కోర్ అర్బన్ ప్రాంతంలో ఐటీ, మౌలిక సదుపాయాలు, సేవారంగానికి ప్రాధాన్యమిస్తామని చెప్పారు. పెరి అర్బన్ ప్రాంతంలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక క్లస్టర్లను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్డు, భవిష్యత్తులో నిర్మించనున్న రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రాంతాన్ని అనుసంధానిస్తూ రేడియల్ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఇప్పటికే 21 రేడియల్ రోడ్లకు సంబంధించి మంజూరు, రూపకల్పన ప్రక్రియ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ రహదారుల అనుసంధానంతో ఫార్మా, బయోటెక్నాలజీ, విద్య, సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాలకు ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేసే అవకాశం ఏర్పడుతుందని వివరించారు. రూరల్ అగ్రికల్చర్ రీజియన్‌లో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను పెద్దఎత్తున ప్రోత్సహించేందుకు అవసరమైన వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక వనరులకు విలువ జోడించే పరిశ్రమలు ఏర్పాటు కావడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని పేర్కొన్నారు.

సంపద సృష్టిలో పారిశ్రామికవేత్తలదే కీలక పాత్ర

మారుతున్న ఆర్థిక పరిస్థితుల్లో సంపద సృష్టికి వ్యవసాయంతోపాటు పరిశ్రమలు, సేవారంగం కీలకంగా మారాయని ఉప ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో వ్యవసాయ రంగం వాటా సుమారు 16 శాతం ఉండగా, పరిశ్రమలు, సేవారంగం కలిపి ఆర్థిక వ్యవస్థకు ప్రధానంగా దోహదపడుతున్నాయని వివరించారు. సేవారంగం వాటా సుమారు 65 శాతంగా ఉందని, పారిశ్రామిక రంగం కూడా ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు.

ఫార్మా, కోర్ ఇండస్ట్రీలు, ఆక్వా, ఎగుమతులు, దిగుమతులు, ఐటీ, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు వంటి విభిన్న రంగాల్లో ఉన్న వ్యాపారవేత్తలు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మరింతగా తోడ్పడాలని పిలుపునిచ్చారు. సంపద సృష్టించేవారికి ప్రతి రాష్ట్రం, ప్రతి సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. పారిశ్రామికవేత్తలు ఎదగడంతోపాటు రాష్ట్రానికి ఉపాధి, పెట్టుబడులు, ఆదాయం పెరగడానికి దోహదపడాలని ఆకాంక్షించారు.

పరిశ్రమలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సహా రాష్ట్ర మంత్రివర్గం మొత్తం పెట్టుబడిదారులకు అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. పరిశ్రమల స్థాపనలో ఎదురయ్యే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

పెట్టుబడులకు అవసరమైన అనుమతులు, భూమి, విద్యుత్, నీరు వంటి సదుపాయాల కల్పనలో ప్రభుత్వ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. రాజకీయాలు, వ్యాపారం, సినీ పరిశ్రమ, వ్యవసాయం, ఐటీ, ఏరోస్పేస్, రక్షణ రంగం తదితర అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడుతుందని చెప్పారు.

అందరినీ కలుపుకొని అభివృద్ధి సాధించాలి

సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా, అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు అందాలని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. పారిశ్రామికవేత్తలు తమ అనుభవం, పరిజ్ఞానాన్ని ఇతర వర్గాలతో పంచుకోవాలని, కొత్తగా వ్యాపారాలు ప్రారంభించాలనుకునే వారికి మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. సమాఖ్య వంటి సంస్థల ద్వారా ఈ తరహా కార్యక్రమాలకు వేదికలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఒక వర్గం మాత్రమే అభివృద్ధి చెందడం సంపూర్ణ ప్రగతి కాదని, తమతోపాటు మరో పదిమందిని ముందుకు తీసుకెళ్లినప్పుడే సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పెట్టుబడిదారులు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రభుత్వం కూడా వారితో కలిసి పనిచేస్తుందని భరోసా ఇచ్చారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలకు స్వాగతం పలికిన భట్టి విక్రమార్క, వ్యాపారాలు విస్తరించుకుంటూ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, ఉపాధి కల్పనకు సహకరించాలని కోరారు.

సుప్రీం వరకు పాదయాత్రలా.. వెంటనే సమాధానం చెప్పండి: రాహుల్ గాంధీపై కోర్టు ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. అక్టోబర్ 12న ఇండియా కూటమి నేతలతో కలిసి రాహుల్ సుప్రీంకోర్టు వరకు పాదయాత్రగా వెళ్లి, అక్కడ నిరసన చేపట్టిన సంగతి తెలిసిందే (రాబజూతీవఎవ జశీబతీ మ్ఫితీఎష్ట్ర). దీనిని తీవ్రంగా పరిగణించిన అత్యున్నత న్యాయస్థానం.. ఆయన వివరణ ఇవ్వాల్సిందేనని ఆదేశించింది. ఇలాంటి చర్యల ద్వారా న్యాయవ్యవస్థను బెదిరించలేరని మందలించింది.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండును మరింత బలంగా వినిపిస్తూ.. 'మార్చ్ ఫర్ డెమోక్రసీ' పేరిట సోమవారం ఇండియా కూటమి నేతలు సుప్రీంకోర్టు (రాబజూతీవఎవ జశీబతీ) వరకు మార్చ్ చేపట్టారు. వీరికి మద్దతుగా వేలాది

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం అక్టోబర్ 16, 2026

దసరా పండుగ ప్రత్యేక బస్సు సర్వీసులు విజయవంతం

- టీజీఎస్ ఆర్టీసీ వీసీ డ ఎండీ వై. నాగిరెడ్డి
- ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా క్షేత్రస్థాయిలో ప్రతీరోజూ సమీక్షలకు ఎండీ ఆదేశం
- అక్టోబర్ 9 నుండి 14 వరకు 2,474 ప్రత్యేక బస్సుల ఆపరేషన్ --- 94.07 శాతం.
- ఖమ్మంలో అత్యధికంగా 133.33%, మెదక్‌లో 123.15%, ఆదిలాబాద్‌లో 116.90% ఆపరేషన్ నమోదు

హైదరాబాద్ అక్టోబర్ 15 జన తెలంగాణ

దసరా పండుగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు సర్వీసులు అత్యంత ప్రణాళికాబద్ధంగా, విజయవంతంగా కొనసాగుతున్నాయని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి వెల్లడించారు. పండుగ వేళ స్వంత ఊర్లకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు తలెత్తకుండా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు (జూన), అన్ని రీజినల్ మేనేజర్లు (=వీ) ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఎండీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

అక్టోబర్ 9 నుండి 14 వరకు నడిపిన ప్రత్యేక సర్వీసుల గణాంకాలను పరిశీలిస్తే...

సంస్థ మొత్తం 2,630 బస్సులను సిద్ధం చేయగా... 2,474 బస్సులను విజయవంతంగా నడిపి 94.07 శాతం లక్ష్యాన్ని సాధించిందని ఎండీ వివరించారు. అక్టోబర్ 10న అమావాస్య రోజున ప్రయాణికుల రద్దీ ఊహించని విధంగా పెరిగినప్పటికీ,



కేటాయించిన 529 బస్సులకు గాను 689 బస్సులను నడిపించి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం జరిగింది.

జోన్ల వారీగా దసరా - 2026 ప్రత్యేక సర్వీసుల నిర్వహణ ఇలా... (09/10/26 నుండి 14/10/26 వరకు) :

కరీంనగర్ జోన్ 1,770 బస్సుల లక్ష్యానికి గాను 1,565 బస్సులను నడిపి 88.42 శాతం సాధించింది . ఇందులో ఖమ్మం రీజియన్ నిర్ణయించిన 273 బస్సులకు గాను 364 బస్సులను నడిపి 133.33 శాతంతో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలవగా, ఆదిలాబాద్ రీజియన్ 116.90 శాతం, కరీంనగర్ 94.76 శాతం, వరంగల్ 66.73 శాతం, నిజామాబాద్ 62.69 శాతం ఆపరేషన్ సాధించాయి.

అలాగే హైదరాబాద్ జోన్ 860 బస్సులకు గాను 682 బస్సులను నడిపి 79.30 శాతం ప్రగతిని కనబరిచింది. ఈ జోన్ పరిధిలోని మెదక్ రీజియన్ 123.15 శాతంతో మెరుగైన సేవలు అందించగా, నల్గొండ 79.70 శాతం, మహబూబ్‌నగర్ 70.17 శాతం, రంగారెడ్డి రీజియన్ 37.74 శాతం ఆపరేషన్ నమోదు చేశాయి. దీనికి అదనంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అదనపు రద్దీని తట్టుకోవడానికి ఎటువంటి ముందస్తు ప్రణాళిక లేకపోయినా ప్రత్యేకంగా 227 బస్సులను అందుబాటులోకి తెచ్చి ప్రయాణికులకు రవాణా సదుపాయం కల్పించారు.

అదేవిధంగా 16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అవసరమైన చోట్ల అదనపు బస్సు లను నడపాలని ఆయన అధికారులను ఆదేశించారు. స్పెషల్ బస్సుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎండీ నాగిరెడ్డి అధికారులకు సూచించారు

పండుగ ముగిసిన అనంతరం తిరిగి నగరాలకు చేరుకునే ప్రయాణికుల కోసం కూడా ఇదే తరహాలో ప్రత్యేక బస్సు సర్వీసులను సిద్ధం చేయాలని అధికారులను ఎండీ వై. నాగిరెడ్డి ఆదేశించారు...

టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ ను ఎఇఇ.స్త్రంతీఎఐబం.అఅ వెబ్ సైట్ లో బుక్ చేసుకోవాలని ఆయన తెలిపారు. దసరా కు స్వంత ఊర్లకు వెళ్లే ప్రయాణీకులు ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 లలో సంప్రదించాలని ఎండీ నాగిరెడ్డి సూచించారు. బస్ స్టేషన్లలో తాగునీరు, విశ్రాంతి వసతులు, పారిశుద్ధ్యం మరియు భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రయాణికులందరూ ఆర్టీసీ సేవలనే వినియోగించుకుని సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎండీ నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

సుల్తాన్‌పూర్‌లో పత్తి రైతులతో ఎ+క్రాణ-జూ సీఎండీ ముఖాముఖి



హైదరాబాద్ అక్టోబర్ 15 జన తెలంగాణ

సంగారెడ్డి జిల్లా చౌట్కూర్ మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో పత్తి సాగు చేస్తున్న రైతులతో ఎ+క్రాణజూ సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్, జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ శ్రీమతి ఉమా హారతి ఎన్. ముఖాముఖి సమావేశమయ్యారు.

రైతుల వ్యవసాయ విద్యుత్ అవసరాలు, సరఫరాలో అంతరాయాలు, తక్కువ వోల్టేజీ సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యుత్ ఫీడర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని, అంతరాయాలను తక్షణమే పరిష్కరించాలని, దెబ్బతిన్న డీటీఆర్‌లను త్వరితగతిన మార్చి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎండీ అధికారులకు సూచించారు

విద్యుత్ రంగంలో కృత్రిమ మేధస్సు వినియోగంపై జాతీయ సదస్సుకు ఎ+క్రాణజూ నుంచి తొమ్మిది మంది ఇంజినీర్లు

- సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేయడమే లక్ష్యం:
- సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్

హైదరాబాద్: అక్టోబర్ 15 జన తెలంగాణ

విద్యుత్ పంపిణీ వ్యవస్థలో సాంకేతిక సామర్థ్యాన్ని పెంపొందించడం, ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం, వినియోగదారులకు మరింత సమర్థవంతమైన సేవలు అందించడం లక్ష్యంగా ఎ+క్రాణజూ కీలక ముందడుగు వేసింది. ఇందులో భాగంగా, భారత విద్యుత్ రంగాన్ని కృత్రిమ మేధస్సు (క్రా×) ఆధారితంగా తీర్చిదిద్దే అంశంపై న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ స్థాయి మేధోమథన సదస్సుకు సంస్థ నుంచి తొమ్మిది మంది ఇంజినీర్లను నామినేట్ చేసింది.

న్యూఢిల్లీలోని మాణెక్షా సెంటర్, పరేడ్ రోడ్‌లో అక్టోబర్ 14, 15 తేదీల్లో "జజూా దీక్షిఅఅర్‌శీతీఎఅఅస్త్ర జుజవత్ -- మ్మిఎఅఅస్త్ర ×అఎఱుఅ గ్రాశీవతీ శావషిశీతీ క్రా× జుఱుఎశ్రీవన" పేరుతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు.

ఎ+క్రాణజూ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ దార్శనికతకు అనుగుణంగా ఇంజినీర్లలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, ఆధునిక డిజిటల్ పరిష్కారాలను విద్యుత్ పంపిణీ కార్యకలాపాల్లో వినియోగించడం వంటి అంశాలకు సంస్థ ప్రాధాన్యత ఇస్తోంది. మారుతున్న సాంకేతిక అవసరాలకు అనుగుణంగా సీనియర్, యువ ఇంజినీర్లు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సీఎండీ ఆకాంక్షిస్తున్నారు.

విద్యుత్ రంగంలో ఏఐతో మెరుగైన సేవలకు అవకాశాలు

కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ, కేంద్ర నూతన పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ, కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ (జజూా), కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (జజు=జ),



భారత వాణిజ్య పరిశ్రమల సమాఖ్య (ఖీ×జజ×), +=×ణ-×చీణ×ూూ, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన ప్రముఖులు, ఉన్నతాధికారులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు.

విద్యుత్ రంగంలో కృత్రిమ మేధస్సు వినియోగం, డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న నిర్వహణ పద్ధతులు, ఆధునిక పరిష్కారాలపై చర్చించేందుకు ఈ సదస్సు కీలక వేదికగా నిలుస్తోంది.

ఏఐ, డిజిటల్ టూల్స్‌ను సమర్థంగా వినియోగించడం ద్వారా విద్యుత్ వ్యవస్థ పనితీరును నిరంతరం పర్యవేక్షించడం, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర పరికరాల్లో సంభవించే వైఫల్యాలను ముందుగానే గుర్తించడం, విద్యుత్ అంతరాయాల నిర్వహణను మెరుగుపరచడం, కార్యకలాపాల సమాచారాన్ని వేగంగా విశ్లేషించడం, రోజువారీ విధుల్లో ఆటోమేషన్‌ను పెంచడం వంటి అంశాలపై ఇంజినీర్లకు అవగాహన కలగనుంది.

సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యం

వివిధ విభాగాలకు చెందిన ఇంజినీర్లు ఈ సదస్సులో పాల్గొనడం ద్వారా పొందే పరిజ్ఞానం, ఆలోచనల మార్పిడి సంస్థ కార్యకలాపాల్లో ఆచరణాత్మక మార్పులకు దోహదపడుతుందని ఎ+క్రాణజూ భావిస్తోంది. సదస్సులో నేర్చుకున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యుత్ పంపిణీ వ్యవస్థలో అన్వయించడం ద్వారా నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడం, సమస్యలను వేగంగా గుర్తించి పరిష్కరించడం, క్షేత్రస్థాయి సిబ్బంది పనులను సులభతరం చేయడం సాధ్యమవుతుంది.

ఇంజినీర్లకు నిరంతర అభ్యాసం, సాంకేతిక నైపుణ్యాభివృద్ధి, వినూత్న ఆలోచనలకు అవకాశాలు కల్పిస్తూ, భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉండే ఆధునిక విద్యుత్ పంపిణీ సంస్థగా ఎ+క్రాణజూను తీర్చిదిద్దాలన్న సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ దార్శనికతకు ఈ కార్యక్రమం ప్రతిబింబంగా నిలుస్తోంది. తద్వారా సంస్థ పనితీరును మరింత మెరుగుపరిచి, వినియోగదారులకు విశ్వసనీయమైన, నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా ఎ+క్రాణ-జూ ముందుకు సాగుతోంది.

వివిధ విభాగాల నుంచి తొమ్మిది మంది ఇంజినీర్లు

ఈ సదస్సుకు ఎ+క్రాణజూ నుంచి ఐటీ, ఆపరేషన్స్, స్టోర్స్, టెక్నికల్ విభాగాలకు చెందిన తొమ్మిది మంది ఇంజినీర్లు పాల్గొంటున్నారు.

పి.ఏ. జ్యోతిర్మయి -- డివిజనల్ ఇంజినీర్, ఐటీ

మాధవి పొతుల -- అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్, ఐటీ

ఐ. ప్రవీణ్ -- అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్, టెక్నికల్

ప్రవీణ్ కుమార్ లింగంపల్లి -- అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్, స్టోర్స్, హైదరాబాద్

శ్రేయాన్ కొంపెల్ల -- అసిస్టెంట్ ఇంజినీర్, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ (గాడవీ)

ఐ. కల్యాణ్ -- అసిస్టెంట్ ఇంజినీర్, ఐటీ

ఎం. రాకేష్ కుమార్ -- అసిస్టెంట్ ఇంజినీర్, ఐటీ

ఈ. ప్రవీణ్ కుమార్ గౌడ్ -- అసిస్టెంట్ ఇంజినీర్, ఐటీ

ఎం. శివశంకర్ -- అసిస్టెంట్ ఇంజినీర్, ఐటీ

కొండాపూర్ పరిధిలో విద్యుత్ సరఫరా మెరుగుదలకు 16 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



హైదరాబాద్: అక్టోబర్ 15 జన తెలంగాణ

ఎ+క్రాణజూ సైబరాబాద్ సర్కిల్ పరిధిలోని కొండాపూర్ ఆపరేషన్ డివిజన్‌లో విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని పెంచేందుకు 33/11 కేవీ కొత్తగూడ సబ్‌స్టేషన్‌లో 12.5 ఎంవీఏ సామర్థ్యం గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 16 ఎంవీఏ సామర్థ్యం గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి, విజయవంతంగా ఛార్జింగ్ చేశారు.

సైబరాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఆపరేషన్స్) టి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టారు. ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం పెంపుతో సంబంధిత ప్రాంతాల్లో విద్యుత్ లోడ్‌ను మెరుగ్గా నిర్వహించడంతో పాటు, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడానికి అవకాశం ఉంటుంది.

ఈ సామర్థ్య పెంపు ద్వారా జాగృతి కాలనీ, శిల్పా పార్క్, కొండాపూర్, ఇజ్జత్‌నగర్ గ్రామం, సైబర్ విలేజ్, ఆనంద్ నగర్, కొత్తగూడ, భిక్షపతి నగర్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిర్వహణలో ప్రయోజనం చేకూరనుంది.

ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ ఆపరేషన్స్ డివిజనల్ ఇంజినీర్ (ణజు) ఆర్. శ్యామ్ కుమార్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ (ూాణజు) ఛి. కమలాకర్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజినీర్ (ూాజు) ఎస్. రంగారెడ్డి, సంబంధిత సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ఎ+క్రాణజూ నిరంతరం విద్యుత్ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తోంది.

సింగరేణిలో ప్రస్తుతం తొమ్మిది గనుల నుంచి జీ-9 గ్రేడ్ బొగ్గు ఉత్పత్తి అవుతోంది.

- సింగరేణిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర నాయకుల ఆరోపణలకు మంత్రి శ్రీధర్ బాబు గారి కౌంటర్

హైదరాబాద్ అక్టోబర్ 15 జన తెలంగాణ

సింగరేణిలో ప్రస్తుతం తొమ్మిది గనుల నుంచి జీ-9 గ్రేడ్ బొగ్గు ఉత్పత్తి అవుతోందన్నారు గత పదేళ్లలో ఇంధన సరఫరా ఒప్పందాలు ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ఏటా సగటున సుమారు 4 మిలియన్ టన్నుల జీ-9 బొగ్గు సరఫరా అయిందనీ

ఈ ఏడాది ఇప్పటివరకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సింగరేణి 25 మిలియన్ టన్నులకు పైగా బొగ్గు సరఫరా చేసింది. అందులో జీ-9 గ్రేడ్ బొగ్గు 1.20 మిలియన్ టన్నులు (12 లక్షల టన్నులు) మాత్రమే. దానిలోనూ 0.52 మిలియన్ టన్నులు తెలంగాణ జెన్కో విద్యుత్ కేంద్రాలకే సరఫరా అయిందన్నారు

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి ఏటా 14 మిలియన్ టన్నుల జీ-9 బొగ్గు సరఫరా చేసేలా ఇంధన సరఫరా ఒప్పందం మీ హయాంలో జరిగిందే. సింగరేణి భవిష్యత్తులో చేపట్టే కొత్త గనుల నుంచి పెరిగే ఉత్పత్తిని పరిగణనలోకి తీసుకొని ఆ ఒప్పందం జరిగింది.

మరి ఆ కొత్త గనులు ఎందుకు రాలేదు..? కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన బొగ్గు గనుల వేలంలో సింగరేణి పాల్గొనకపోవడంతో కీలకమైన కోయగూడెం-3, సత్తుపల్లి-3 బ్లాకులు సంస్థకు దక్కలేదు. ఫలితంగా ఏటా దాదాపు 10 మిలియన్ టన్నుల నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసే అవకాశాన్ని సింగరేణి కోల్పోయిందనీ పేర్కొన్నారు

దాదాపు 14 గనులు మూతపడటం కూడా ఉత్పత్తిపై గణనీయమైన ప్రభావం చూపింది. దీనివల్ల 15 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యాన్ని సింగరేణి కోల్పోయింది వాస్తవం కాదా?

రెండేళ్లలోనే నైనీ బొగ్గు గనికి అనుమతులు సాధించి ఉత్పత్తి ప్రారంభించాం. మీ హయాంలో నైనీ వైపు కన్నెత్తి కూడా చూడలేదనీ

2013 లో మా యూ పీ ఏ ప్రభుత్వం మంజూరు చేసిన తాడిచెర్ల బ్లాక్-2కు మైనింగ్ అనుమతులు తెచ్చాం. వేలం ద్వారా మణుగూరు పీకే ఓసీ-2 డిప్లైడ్ బ్లాక్ను సింగరేణికి



దక్కించాం. వీటితో రానున్న రోజుల్లో సింగరేణి ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది.

137 ఏళ్ల సుదీర్ఘ మైనింగ్ అనుభవం ఉన్న సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి, లోడింగ్ నుంచి రవాణా, తూకం, తుది పంపిణీ వరకు ప్రతి దశను పర్యవేక్షించే సాంకేతికత ఆధారిత, బహుళ అంచెల వ్యవస్థ అమల్లో ఉందనీ గుర్తు చేశారు

ూూూ/జుఱా అనుసంధానం, ఛూూ/ఛ్రా ద్వారా వాహనాల ట్రాకింగ్, జియో-ఫెన్సింగ్, ఎలక్ట్రానిక్ తూకం, ఆకస్మిక తనిఖీలు, బూమ్ బారియర్లు, బొగ్గు నిల్వల క్రమానుగత పరిశీలన, బొగ్గు చోరీ నిరోధక (ూజు) బృందాలు, నిరంతర నివారణాత్మక విజిలెన్స్ చర్యలు... ఇన్ని అంచెల నిఘా ఉంది. ప్రతి టన్నుకూ లెక్క ఉన్న ఈ వ్యవస్థలో బొగ్గు మాయమయ్యే అవకాశమే లేదు.

ఆధారాలు ఉంటే బయటపెట్టండి. లేకుంటే సింగరేణి కార్మికుల, అధికారుల నిజాయితీపై బురద చల్లడం మానుకోండనీ పేర్కొన్నారు

సైట్ విజిట్ సర్టిఫికెట్ను సింగరేణి సంస్థ ప్రయోజనం కోసం మాత్రమే ప్రవేశపెట్టాం. ఇది ఏ ఒక్కరి ప్రయోజనం కోసం ఉద్దేశించింది కాదు అని

కాంట్రాక్టు చేపట్టేవారికి తాము చేయబోయే పనిపై ముందే పూర్తి అవగాహన ఉండాలి. టెండర్ దక్కిన తర్వాత ఎలాంటి ఆటంకాలు లేకుండా పనులు జరగాలి... ఇదే ఈ నిబంధన ఉద్దేశం.

గతంలో ఓవర్ బర్డెన్ తొలగింపు టెండర్లలో పాల్గొన్న కాంట్రాక్టర్లు అక్కడి భౌగోళిక పరిస్థితి, స్థానిక సాంఘిక అంశాలు, మౌలిక సదుపాయాలను స్వయంగా పరిశీలించకుండానే టెండర్లు వేసేవారు. టెండర్ దక్కి పని మొదలుపెట్టిన తర్వాత పరిస్థితులకు ఇమడలేక పనులు ఆపేయడం, మధ్యలోనే వదిలేసి వెళ్లడం జరిగింది. నష్టపోయింది సింగరేణే. అందుకే ఈ నిబంధన ఆరోగ్యకరమైన పోటీకి, సమర్థంగా పనిచేయగలిగే వారికి అవకాశం కల్పించేదే. అని

ఇది సింగరేణికే ప్రత్యేకం కాదు. జీఎండీసీ-గుజరాత్, జీఐపీసీఎల్, ఎన్ఎండీసీ, కొన్ని సోలార్ ప్రాజెక్టులు, ఈపీసీ కాంట్రాక్టుల్లోనూ దీన్ని అమలు చేస్తున్నారు.

సింగరేణిలోనూ ఇది కొత్త కాదు. కోల్ ఇండియా అనుబంధ సంస్థ అయిన సీఎంపీడీఐ సలహా మేరకు 2018, 2021, 2023లో సి.హెచ్.పి.ల నిర్మాణం కోసం పిలిచిన టెండర్లలోనూ సైట్ విజిట్ ను పొందుపరిచారన్నారు

ఈ నిబంధన ప్రవేశపెట్టిన తర్వాత కాంట్రాక్టు దక్కించుకున్నవారు ఎలాంటి అవాంతరాలు లేకుండా ఓవర్ బర్డెన్ తొలగింపును సజావుగా కొనసాగిస్తున్నారు

2018, 2021, 2023 టెండర్లలో సరైనదైన నిబంధన ఇప్పుడు తప్పెలా అవుతుంది? అప్పుడు నోరు మెదపని వారు ఇప్పుడు ప్రశ్నించడం కేవలం రాజకీయమే అని

సింగరేణి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి సంస్థ. ఇందులో రాష్ట్ర ప్రభుత్వానికి 51 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉంది. సంస్థను మరింత బలోపేతం చేసి, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

నిజానికి సింగరేణిని ప్రైవేటీకరణ వైపు నెట్టింది గత పాలకులే. బొగ్గు బ్లాకుల వేలంలో సింగరేణిని పాల్గొననివ్వకుండా, సంస్థకు కొత్త బ్లాకులు దక్కకుండా చేసి, తమ సన్నిహితులకు బ్లాకులు దక్కేలా చేసుకున్నారు. అని తెలిపారు

ప్రజా ప్రభుత్వం ఒకే లక్ష్యంతో పనిచేస్తోంది. సింగరేణికి కొత్త బొగ్గు గనులను సాధిస్తున్నాం.

భవిష్యత్తులోనూ మరిన్ని గనులను సాధించేందుకు కృషి చేస్తాం. బొగ్గు ఉత్పత్తితో పాటు కీలక ఖనిజాలు, థర్మల్, సౌర విద్యుత్ రంగాల్లో సింగరేణి విస్తరించేలా కార్యాచరణ చేపడుతున్నాం.

గనులు పోగొట్టిన వారు ప్రైవేటీకరణ గురించి మాట్లాడుతున్నారు. గనులు తెస్తున్న మేము సింగరేణిని కాపాడుతున్నాం. అని

సింగరేణి సంపదను పెంచడం... ప్రజలకు పంచడం

ఇదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. దుష్ప్రచారంతో దీన్ని ఎవరూ ఆపలేరు. అని తెలిపారు

బండ్లగూడ మరియు హైదర్షాకోట్ డివిజన్లలో రూ. 425.20 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

సైబరాబాద్ అక్టోబర్ 15 జన తెలంగాణ



రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ (డివిజన్ 121) మరియు హైదర్షాకోట్ (డివిజన్ 123) డివిజన్లలో నూతనంగా పూర్తి చేసిన వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ గారు ఈరోజు లాంఛనంగా ప్రారంభించారు.

స్థానిక ప్రజల మౌలిక వసతుల మెరుగుదల కోసం సుమారు రూ. 425.20 లక్షల అంచనా వ్యయంతో ఈ పనులను అందుబాటులోకి తెచ్చారు. ఇందులో భాగంగా స్నేహిత హిల్స్ (డివిజన్ 123) లో రూ. 214.00 లక్షలతో యుజిడి ఉ సీసీ రోడ్ల పనులు, అలాగే పద్మావతి కాలనీ ఎ-బ్లాక్ (రూ. 81.20 లక్షలు) మరియు సి-బ్లాక్ (రూ. 130.00 లక్షలు) లలో చేపట్టిన యుజిడి మరియు సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి లలిత గారు, స్పోర్ట్స్ అథారిటీ ఎజడవీణ సోని బాలాదేవి, ఉద్యోగులు



హైదరాబాద్ అక్టోబర్ 15 జన తెలంగాణ

హైదరాబాద్‌లోని ఎల్బీ ఇండోర్ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మంత్రి వాకిటి శ్రీహరి గారి సతీమణి లలిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎజ ఉ వీణ) సోని బాలాదేవి గారితో పాటు అథారిటీ ఉద్యోగులు పాల్గొని బతుకమ్మ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకుంటూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం అక్టోబర్ 16, 2026

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రక్షాళన చేస్తాం

- ఏళ్ల తరబడి తిష్టవేసిన అధికారులను బదిలీ చేస్తాం
- 2018 నుంచి క్లెయిమ్‌లపై సమగ్ర విజిలెన్స్ విచారణ
- అక్రమాలకు పాల్పడిన వారెవరైనా ఉపేక్షించం
- నా సిఫారసు లేఖతో క్లెయిమ్ మంజూరైనట్లు వచ్చిన వార్తలు అవాస్తవం
- శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్, అక్టోబర్ 15:జన తెలంగాణ



కార్మికుల సంక్షేమ నిధులను పరిరక్షించడంతో పాటు పరిపాలనలో పారదర్శకతే లక్ష్యంగా కార్మిక శాఖలో సమూల ప్రక్షాళన చేపట్టనున్నట్లు శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో క్లెయిమ్‌ల పరిష్కార ప్రక్రియను ప్రక్షాళన చేయడంతో పాటు, ఏళ్ల తరబడి ఒకే చోట తిష్టవేసిన అధికారులను త్వరలోనే బదిలీ చేస్తామని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి రూపాయి సక్రమంగా వినియోగమయ్యేలా పటిష్ఠమైన వ్యవస్థను రూపొందిస్తామన్నారు.

సచివాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. కార్మిక శాఖలో క్లెయిమ్‌ల ప్రాసెసింగ్‌లో అవకతవకలు జరిగినట్లు గుర్తించిన వెంటనే ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని తెలిపారు. ప్రాథమిక ఆధారాల మేరకు ఇద్దరు అధికారులను ఇప్పటికే సస్పెండ్ చేశామని, వ్యవహారంపై సమగ్ర విజిలెన్స్ విచారణకు ఆదేశించామని వెల్లడించారు. విచారణలో ఎవరిపాత్ర బయటపడినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

కార్మికుల పరిహార క్లెయిమ్‌ల పరిష్కారంలో పారదర్శకత లోపించడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని మంత్రి తెలిపారు. బోగస్ పత్రాలు, నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాల ఆధారంగా అక్రమంగా క్లెయిమ్‌లు పొందినట్లు ఆరోపణలు రావడంతో 2018 నుంచి ఇప్పటివరకు నమోదైన అన్ని రకాల క్లెయిమ్‌లను సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించినట్లు చెప్పారు. జాయింట్ లేబర్ కమిషనర్ స్థాయిలో ప్రాథమిక విచారణ జరిపి ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకున్నామని వివరించారు. దాని ఆధారంగా విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు తెలిపారు.

విజిలెన్స్ నివేదిక నెల, రెండు నెలల్లో వచ్చే అవకాశం ఉందని, నివేదిక అందిన వెంటనే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తప్పు చేసిన అధికారులు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

క్లెయిమ్‌ల పరిశీలన, పరిహారం మంజూరు, చెల్లింపుల బాధ్యత సంబంధిత కార్మిక శాఖ అధికారులదేనని మంత్రి తెలిపారు. బోర్డులోని విధానాలను సమీక్షించి, అక్రమాలకు ఆస్కారం లేకుండా ప్రక్రియలను మరింత పటిష్ఠం చేస్తామన్నారు. వివిధ సంస్థలు, నిర్మాణదారుల నుంచి వసూలు కావాల్సిన వందల కోట్ల రూపాయల లేబర్ సెస్సును నిబంధనల ప్రకారం పెనాల్టీలతో సహా వసూలు చేస్తామని వెల్లడించారు.

తన సిఫారసు లేఖ ఆధారంగా కార్మికుల పరిహార క్లెయిమ్ మంజూరైనట్లు ఒక పత్రికలో వచ్చిన కథనాలు అవాస్తవమని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులను ఆశ్రయించడం సహజమని, సంబంధిత అధికారులకు నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించడం సాధారణ విధానమని చెప్పారు. తన వద్దకు వచ్చిన దరఖాస్తుపై నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మాత్రమే సూచించానని వివరించారు. అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఉండటంతో ఆ దరఖాస్తును తిరస్కరించారని, దరఖాస్తుదారుడికి ప్రభుత్వం నుంచి ఎలాంటి పరిహారం చెల్లించలేదని తెలిపారు. చెల్లింపే జరగనప్పుడు తన సిఫారసుతో క్లెయిమ్ మంజూరైనట్లు ప్రచారం చేయడం సరికాదన్నారు. వాస్తవాలను నిర్ధారించుకున్న తర్వాతే వార్తలు ప్రచురించాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు.

సింగరేణి సంస్థ పరిస్థితిపై బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సింగరేణిలో ఉద్యోగుల సంఖ్య లక్ష నుంచి 38 వేలకు పడిపోయిందని, దాదాపు 62 వేల ఉద్యోగాలు తగ్గిపోయాయని అన్నారు. ఆ పదేళ్లలో ఒక్క కొత్త బొగ్గు గని కూడా సంస్థకు రాలేదని పేర్కొన్నారు.

బొగ్గు గనుల వేలం చట్టానికి పార్లమెంట్‌లో అనుకూలంగా ఓటేసింది బీఆర్ఎస్ ఎంపీలేనని మంత్రి గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు గనులు కేటాయించే అవకాశాలపై కేంద్ర ప్రభుత్వం లేఖ రాసినా అప్పటి ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వేలంలో పాల్గొని ఆర్కేఓసీ మైన్, తాడిచర్లలో మరో గనిని సింగరేణికి దక్కేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

కొత్త గనుల ఏర్పాటు ద్వారా బొగ్గు ఉత్పత్తి పెరగడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. సంస్థ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని పెట్టుబడులు పెట్టడం అత్యవసరమని, సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ విస్తరణకు అవసరమైన నిధులను క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కింద కేటాయించడం సంస్థ దీర్ఘకాలిక ప్రయోజనాల కోసమేనని వివరించారు.

సింగరేణి ప్రభావిత ప్రాంతాలైన మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరుకు దక్కాల్సిన డీఎంఎఫ్‌టీ నిధులను గత బీఆర్ఎస్ పాలనలో సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ ప్రాంతాలకు మళ్లించారని మంత్రి అన్నారు. బొగ్గు గనుల ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి, స్థానిక ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన నిధులను ఇతర ప్రాంతాలకు మళ్లించడం సమంజసం కాదన్నారు.

సింగరేణి సంస్థపై గత ప్రభుత్వం బకాయిల భారాన్ని మోపిందని, కాంట్రాక్టర్ల బిల్లులు, ఉద్యోగుల బకాయిలు పెండింగ్‌లో పెట్టిందని విమర్శించారు. సంస్థ ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేస్తూ, భవిష్యత్తులో పోటీని తట్టుకునేలా పెట్టుబడులు పెట్టడం ప్రస్తుత ప్రభుత్వ విధానమని తెలిపారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అప్పుల ఊబిలోకి నెట్టిందని మంత్రి అన్నారు. రాష్ట్రంపై సుమారు రూ.8 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని, గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన బకాయిలు, అప్పులపై వడ్డీల చెల్లింపులు ప్రస్తుత ప్రభుత్వానికి భారంగా మారాయని అన్నారు.

ప్రజాధనాన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రాజెక్టుల వ్యయం, నిధుల వినియోగంపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత బీఆర్ఎస్ నేతలపై ఉందన్నారు.

ప్రామాణికమైన అర్బన్ పోలీసింగ్‌తో నేరగాళ్లపై ఉక్కుపాదం మోపాలి:

డిజిపి సి. వి. ఆనంద్
- నేరాల కట్టడికి నిరంతర గస్తీ.. సత్వర స్పందన
- అర్బన్ పోలీసింగ్‌లో సాంకేతికత, వినూత్న విధానాలకు ప్రాధాన్యం
- ప్రజలు పోలీసులు స్పందించే తీరును బట్టే పోలీసు పనితీరును అంచనా
- మల్కాజిగిరి కమిషనరేట్ సమీక్షలో డిజిపి సి. వి. ఆనంద్

హైదరాబాద్, అక్టోబరు 15: జన తెలంగాణ



నేరాల నియంత్రణకు నిరంతర పెట్రోలింగ్, పటిష్ఠ నిఘా, సత్వర స్పందన కీలకమని డిజిపి సి. వి. ఆనంద్ పేర్కొన్నారు. అర్బన్ పోలీసింగ్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, వినూత్న విధానాలను వినియోగిస్తూ నేరగాళ్లపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. నేరాల స్వభావం, ప్రాంతాల వారీ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని గస్తీ, నిఘా పెంచాల్సిన అవసరాన్ని వివరించారు. గురువారం మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్‌లో సీపీ సుమతి, ఇతర పోలీసు అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన నేరాల నియంత్రణ, దర్యాప్తు, రాత్రి గస్తీ, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై సమీక్షించారు.

నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

బొల్లారం కైకూరులోని విల్లా ఆర్కిడ్స్ గేటెడ్ కమ్యూనిటీలో ఐదు సంవత్సరాల పాపను దారుణంగా హత్య సంఘటన గుర్తు చేస్తూ నిందితుని అరెస్టు చేసినట్లుగా వివరించారు. ఇలాంటి ఘటనల పునరావతం కాకుండా పోలీసులు నిరంతరం నిఘాతోపాటుగా సీసీటీవీలో కమ్యూనిటీలో ఏర్పరు చేసుకునే విధంగా చూడాలన్నారు. దీంతో పాటుగా బొల్లారంలోని ఆయుధాల చోరీ కేసుకు సంబంధించిన అంశాలను కూడా డిజిపి ప్రస్తావిస్తూ ఆయుధాల చోరీ కేసులో పటిష్టమైన దర్యాప్తుతో వెంటనే అరెస్ట్ చేసామన్నారు. కమిషనరేట్ పరిధిలో ఇళ్లల్లో దొంగతనాలు చేస్తూ దొంగతనాన్ని పాల్పడ్డ నేపాల్ గ్యాంగ్ సంబంధించిన వాటి పైన దృష్టి సాదించాలని, చోరీ కేసులు పటిష్ట నిఘాతోని నియంత్రించాలని ఆదేశించారు.

డిజిపి పలు సూచనలు...

మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరాలపై కళాశాలలు, గేటెడ్ కమ్యూనిటీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డీజీపీ సూచించారు. ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, ప్రమాదాల హాట్‌స్పాట్లను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. కీసర, ఎల్‌బీనగర్, ఉప్పల్, బేగంపేట, జవహర్‌నగర్, మేడిపల్లి, కుషాయిగూడ తదితర ప్రాంతాల్లో ఆస్తి నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నేరాల గుర్తింపు, సొత్తు రికవరీని మెరుగుపరచడంతోపాటు తీవ్రమైన నేరాలు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. మురికివాడలు, బస్తీల్లో నేరాల హాట్‌స్పాట్లను గుర్తించి, పునరావృత నేరాలకు పాల్పడేవారిపై బైండోవర్ చర్యలు చేపట్టాలన్నారు.

పోక్సో కేసుల్లో సమర్థవంతమైన దర్యాప్తు

మహిళలు, బాలికల భద్రతకు పోక్సో చట్టాన్ని సమర్థంగా అమలు చేయాలని డిజిపి సూచించారు. షీ టీమ్స్ సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జవహర్‌నగర్, హయత్‌నగర్, కుషాయిగూడ, వనస్థలిపురం, కీసర పోలీస్‌స్టేషన్ల పరిధిలో నమోదవుతున్న పోక్సో కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కేసులను క్షుణ్ణంగా సమీక్షించి, సాంకేతిక ఆధారాలతో సమర్థవంతంగా దర్యాప్తు పూర్తి చేసి, గడువులోగా చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. బాధితులకు పరిహారం అందేలా చూడటంతోపాటు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని స్పష్టం చేశారు.

గస్తీతోనే నేరగాళ్ల కదలికలకు అడ్డుకట్ట

పోలీసు స్టేషన్ల వారీగా నేరాల నమోదును విశ్లేషిస్తూ, నేరాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్ల (ఎస్‌హెచ్‌ఓలు) డయల్ 112 ఫిర్యాదులపై స్పందించడంతోపాటు గస్తీ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేస్తే నేరగాళ్ల కదలికలను నియంత్రించవచ్చన్నారు. పాత నేరగాళ్ల ఇళ్లకు వెళ్లి వారి ప్రస్తుత కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, రౌడీషీటర్లను తరచూ తనిఖీ చేయాలని ఆదేశించారు. ఇందుకుగాను 1992 సంవత్సరంలోనే రౌడీలను, ఆర్గనైసేడ్ క్రైమ్స్ ను ఎదుర్కొనేందుకు ఏర్పాటు చేసినట్లుగా పేర్కొన్నారు.

నేరం జరిగిన వెంటనే సంబంధిత బృందాలు రంగంలోకి దిగి ఆధారాలను సేకరించి, నిందితులను గుర్తించేలా సమన్వయంతో పనిచేయాలన్నారు. డివిజన్ ఏసీపీలు, ఎస్‌హెచ్‌ఓలు, సెక్టార్ పోలీసులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని సూచించారు.

కమిషనరేట్‌లో 2,474 కేసులు

మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో నమోదైన వివిధ నేరాలపై డీజీపీ సీవీ ఆనంద్ సమీక్ష నిర్వహించారు. మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో 2026 అక్టోబరు 13 నాటికి 2,474 కేసులు నమోదైనట్లు సీపీ సుమతి వివరించారు.

2024లో 18,778 కేసులు నమోదు కాగా, 2025లో 18,480 కేసులు నమోదయ్యాయి. 2026లో ఇప్పటివరకు ఈ సంఖ్య 23,747కు చేరింది. ముఖ్యంగా దొంగతనాలు, మోసాలు, రోడ్డు ప్రమాదాలు, గాయపరిచే ఘటనలు పెరిగినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

2026లో ఇప్పటివరకు 2,196 దొంగతనాల కేసులు నమోదయ్యాయి. 2024లో 1,484, 2025లో 1,662 కేసులు నమోదయ్యాయి. మోసాల కేసులు 2024లో 2,404 ఉండగా, 2025లో 2,636, 2026లో 2,789కు పెరిగాయి. గాయపరిచిన ఘటనలు 2024లో 1,311 నుంచి 2026లో 1,797కు చేరాయి. రోడ్డు ప్రమాద మరణాలు 2024లో 308, 2025లో 270 ఉండగా, 2026లో ఇప్పటివరకు 340 నమోదయ్యాయి. హత్యలు 2024లో 40, 2025లో 45, 2026లో 41గా ఉన్నాయి. కిడ్నాప్ కేసులు 2026లో 365కు చేరాయి. ఈ నేపథ్యంలో నేరాల నియంత్రణ, దర్యాప్తు, సొత్తు రికవరీపై పోలీసులు మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.

నేరాల గణాంకాలను విశ్లేషించి, పెరుగుతున్న నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డీజీపీ అధికారులకు సూచించారు.

కమిషనరేట్ పునర్వ్యవస్థీకరణతో కొన్ని పోలీసు స్టేషన్ల పరిధులు మారాయని, సిబ్బంది కేటాయింపుల్లోనూ మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు.

నిందితులు ఇతర రాష్ట్రాల్లో ఉన్నట్లు గుర్తిస్తే, సంబంధిత బృందాలు వెంటనే వెళ్లి వారిని పట్టుకునేలా అవసరమైన అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని సూచించారు. ఎస్ఓటీ బృందాలు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల మరణాలపై డీజీపీ ఆరా తీశారు. కీసర, చర్లపల్లి, ఘట్‌కేసర్ ప్రాంతాల్లో గత ఏడాదితో పోలిస్తే ప్రమాద మరణాల సంఖ్య పెరిగినట్లు అధికారులు వివరించారు. ద్విచక్రవాహన ప్రమాదాలు సుమారుగా 25% అధికంగా ప్రాణనష్టానికి కారణమవుతున్నాయని పేర్కొంటూ, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని డిజిపి సూచించారు. విజయవాడ--వరంగల్ మార్గం, ఔటర్ రింగ్ రోడ్డు పరిసరాల్లో పెట్రోలింగ్ వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు.

కమిషనరేట్ పరిధిలో ప్రతిరోజూ సుమారు 10 నుంచి 11 సైబర్, వైట్ కాలర్ నేరాల కేసులు నమోదవుతున్నట్లు అధికారులు తెలిపారు. సైబర్ నేరాల దర్యాప్తులో నైపుణ్యం పెంచేందుకు అవసరమైన సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని డిజిపి సూచించారు.

డ్రగ్స్ నియంత్రణలో భాగంగా సరూర్‌నగర్‌లో ఈగల్ పోలీసు స్టేషన్ ఉపయోగించుకోవాలని డిజిపి సూచించారు. కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా సమర్థవంతంగా దర్యాప్తు చేసిన అధికారులను గుర్తించి ప్రోత్సాహకాలు, రివార్డులు అందించాలని చెప్పారు. టాస్క్‌ఫోర్స్ బృందాలు రౌడీషీటర్లు, సంఘవిద్రోహ శక్తులపై నిఘా కొనసాగించాలని, వివిధ ప్రాంతాల్లో నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

కమిషనరేట్ పునర్వ్యవస్థీకరణ అనంతరం మల్కాజిగిరికి 235 పోస్టులు రావాల్సి ఉన్నట్లు సీపీ సుమతి వివరించారు. సమావేశంలో డి సి పి లు , ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

భారతరత్న అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు మరువలేనివి...

- బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం...

కరీంనగర్ అక్టోబర్ 15 జన తెలంగాణ



భారతదేశ మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను బీజేపీ మైనారిటీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ఆధ్వర్యంలో కరీంనగర్లోని పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ముఖ్య అతిథిగా విచ్చేసి, అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సాయిని మల్లేశం , మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ ముజీబ్ లు మాట్లాడుతూ.. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కేవలం ఒక శాస్త్రవేత్త మాత్రమే కాదని, కోట్ల మంది యువతకు రోల్ మోడల్, నిరుపమాన దేశభక్తుడని కొనియాడారు. దేశ ప్రగతికి యువత శక్తి ఎంతో కీలకమని నమ్మిన కలాం , విద్యార్థుల్లో ఉన్నతమైన ఆలోచనలు నింపడానికి తన జీవితాంతం కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు,దేశ రక్షణ కోసం అబ్దుల్ కలాం చేసిన కృషి మరువ లేనివన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, సమీయుల్లా అహ్మద్, సైద్, ఫయాజ్, అబూ బకర్, అమెర్, రౌఫ్,తదితరులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.

సింగరేణికి వెళ్లింది సినిమా ప్రమోషన్ కోసమా? కార్మికుల సమస్యలపై మాట్లాడటానికా?



హైదరాబాద్

ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. సింగరేణి పర్యటన సందర్భంగా కేటీఆర్ వ్యవహరించిన తీరును తప్పుబడుతూ, గడ్డం పెంచుకుని వేషం మార్చినంత మాత్రాన ప్రజల విశ్వాసాన్ని పొందలేరని వ్యాఖ్యానించారు.

సింగరేణి కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తారని భావిస్తే, కేటీఆర్ ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేయడానికే ప్రాధాన్యత ఇచ్చారని వేముల వీరేశంగారు విమర్శించారు.

సింగరేణిని గతంలో దోచుకున్నవారే ఇప్పుడు నీతులు చెబుతున్నారని, సిరులు కురిపించే సంస్థకు ద్రోహం చేసింది బీఆర్ఎస్ నేతలేనని ఆరోపించారు.

కార్ రేసు, కాళేశ్వరంపై స్వయం విచారణ కోరే దమ్ముందా?

కేటీఆర్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే కార్ రేసు, కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారాలపై విచారణ జరపాలని ఈడీకి లేఖ రాయాలని వీరేశంగారు సవాల్ విసిరారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన వ్యవహారాలపై సమాధానం చెప్పకుండా ఇతరులపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సింగరేణి వ్యవహారంలో జొరబడి కేసీఆర్ కుటుంబ సభ్యులు నేరుగా దోచుకున్నారని ఆరోపించారు.

మూడు హోటళ్ల అంశంపై మరోసారి ప్రశ్నలు

కేటీఆర్‌కు మూడు హోటళ్లు ఉన్నాయని ఆయనే చెప్పుకున్నారని గుర్తుచేస్తూ, ఆ విషయంపై ఇంతకాలం ఎందుకు మాట్లాడలేదని వీరేశం గారు ప్రశ్నించారు. ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అంశాల నుంచి దృష్టి మళ్లించేందుకే ప్రభుత్వంపై రాజకీయ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

ఎల్ నినో పై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు

వర్షాభావ పరిస్థితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కారణమని చెప్పడం సరికాదని వీరేశం అన్నారు. గతంలో కరోనా మహమ్మారి వచ్చినప్పుడు దానికి కేసీఆర్ కారణమని తాము ఆరోపించామా? అని ప్రశ్నించారు. ప్రకృతి పరిస్థితులను రాజకీయాలకు ముడిపెట్టి మాట్లాడటం తగదన్నారు.

రేవంత్ రెడ్డి గారి నాయకత్వంపై ప్రజలకు విశ్వాసం ఉంది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దార్శనికతతో ప్రజలు ఏకీభవిస్తున్నారని, అందుకే కేసీఆర్ ప్రజల్లోకి రావడానికి భయపడుతున్నాడని వేముల వీరేశం గారు వ్యాఖ్యానించారు. కేటీఆర్ చేసే ప్రతి వ్యాఖ్యను, వ్యవహారశైలిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు

బార్ల లక్కి డ్రాకు ఏర్పాట్లు పూర్తి..

హైదరాబాద్ అక్టోబర్ 15 జన తెలంగాణ

టీసీయుఆర్ (తెలంగాణ క్యూర్ అర్బన్ రీజియన్) పరిధి లోని 14 బార్లకు, మిగిలిన కార్పొరేషన్, మునిసిపాలిటీల్లో 27 బార్లకు వచ్చిన దరఖాస్తుల్లో శుక్రవారం జరిగే లక్కి డ్రా ద్వారా బార్ లైసెన్సీలను ఎంపిక కోసం ఎక్సైజ్‌శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

టీసీయుఆర్ పరిధిలోని 14 బార్లకు 4251 దరఖాస్తులు వచ్చాయి. కార్పొరేషన్, మునిసిపాలిటీల్లోని 27 బార్లకు 4519 దరఖాస్తులు వచ్చాయి.

టీసీయుఆర్‌తో పాటు అన్ని జిల్లాల్లో ఈ నెల 16 శుక్రవారం ఉదయం 11 గంటలకు దరఖాస్తుదారుల సమక్షంలో డ్రా ద్వారా బార్ లైసెన్సీలను ఎంపిక చేస్తారని ఎక్సైజ్ శాఖ పేర్కొంది.

టీసీయుఆర్ పరిధిలోని 14 బార్లకు సంబంధించిన లక్కి డ్రాను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ తీస్తారు.

మిగిలిన జిల్లాలో ఆయా జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా లక్కి డ్రాలో బార్ లైసెన్సీలను ఎంపిక చేస్తారు.

టీసీయుఆర్‌లోని 14 బార్లకు సైబరాబాద్, గ్రేటర్ హైదరాబాద్, మల్కాజిగిరి డిప్యూటి కమిషనర్లు పర్యవేక్షిస్తారు.

14 బార్ల కోసం డిప్యూటి కమిషనర్ల పరిధిలోని దరఖాస్తుదారులు ది అడ్రస్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్ నార్సింగ్, గండిపేట మండలం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు సైబరాబాద్ డిప్యూటి కమిషనర్ జె.హరికిషన్ తెలిపారు.

దరఖాస్తుదారులకు ఇప్పటికే వాట్సాప్ ద్వారా, ఎసఎంఎస్ ద్వారా సమాచారాన్ని చేర వేశామని, అందరు ఉదయం. 9 గంటల వరకు హాజరు కావాలని డిప్యూటి కమిషనర్లు కోరారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి, సంప్రదాయాలకు ప్రతీక: గవర్నర్ శివప్రతాప్ శుక్లా

-లోక్ భవన్ లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు
-బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ దంపతులు
-గౌరమ్మకు గవర్నర్ దంపతుల ప్రత్యేక పూజలు..
తెలంగాణ సుభిక్షంగా ఉండాలని ప్రార్థన

హైదరాబాద్, అక్టోబరు 15, జన తెలంగాణ

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు , స్త్రీశక్తికి, సౌభాగ్యానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ రాష్ట్ర ప్రజల్లో ప్రకృతి పట్ల ఆరాధనాభావాన్ని, సాంస్కృతిక వారసత్వం పట్ల గౌరవాన్ని, సామాజిక ఐక్యతను పెంపొందిస్తుందని గవర్నర్ శ్రీ శివప్రతాప్ శుక్లా అన్నారు. పుష్పాలనే దైవ స్వరూపంగా భావించి పూజించే ప్రకృతి ఉత్సవం బతుకమ్మ పండుగ అని గవర్నర్ పేర్కొన్నారు .

గురువారం లోక్‌భవన్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆయన తన సతీమణి జానకి శుక్లాతో కలిసి పాల్గొని, గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలు, శాంతి, ఆరోగ్యం, సమృద్ధి కలగాలని అమ్మవారిని ప్రార్థించారు.

ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ ... పూలతో అలంకరించిన బతుకమ్మ ప్రకృతి సౌందర్యానికి, జీవన వైభవానికి, మానవాళికి ప్రకృతితో ఉన్న విడదీయరాని అనుబంధానికి ప్రతిబింబమని అన్నారు. ప్రకృతిని పరిరక్షించడం, సహజ వనరులను గౌరవించడం, పర్యావరణం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించడం వంటి



విలువలను ఈ పండుగ చాటిచెబుతుందని తెలిపారు.

బతుకమ్మ మహిళల సృజనాత్మకతకు, ఆత్మగౌరవానికి, సామాజిక భాగస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. జానపద గీతాలు, కళలు, సంప్రదాయ ఆచారాల ద్వారా తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని సజీవంగా నిలుపుతున్న మహిళల పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ అమూల్యమైన వారసత్వాన్ని పరిరక్షించి, భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.

ప్రకృతి పరిరక్షణ, మహిళా సాధికారత, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, సామాజిక సామరస్యానికి ప్రాధాన్యమిస్తూ తెలంగాణ పురోగతి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గవర్నర్ పిలుపునిచ్చారు. బతుకమ్మ పండుగ ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, ఐక్యతను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

లోక్‌భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో సుమారు 400 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు . తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు , లోక్‌భవన్ మహిళా ఉద్యోగులు , వారి కుటుంబ సభ్యులు ఉన్నారు. గౌరీదేవి ప్రతిరూపాల చుట్టూ మహిళలంతా చేరి, చప్పట్లు కొడుతూ, లయబద్ధంగా ఉయ్యాల పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు. కోలాటాల కోలాహలంతో అమ్మవారికి నీరాజనాలు పట్టారు. కుటుంబ క్షేమాన్ని కాంక్షిస్తూ, తమ సౌభాగ్యాన్ని నిండు నూరేళ్లు కాపాడమంటూ ఆ తల్లిని మనసారా వేడుకున్నారు. అనంతరం బతుకమ్మలను గవర్నర్ సతీమణి శ్రీమతి జానకి శుక్లా, మహిళా ఉద్యోగినులు లోక్ భవన్ లోని కొలనులో నిమజ్జనం చేశారు. కోలాట బృందాల సందడి, బతుకమ్మ పాటల మధురిమతో లోక్ భవన్ ప్రాంగణం పండుగ కళను సంతరించుకోనుంది.

రంగురంగుల విద్యుత్ దీపాల వెలుగుల్లో... లోక్ భవన్

బతుకమ్మ పండుగ వేళ లోక్ భవన్ రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణలతో జిగేల్‌మంటూ వెలిగిపోయింది. పూల పండుగైన బతుకమ్మకు ఈ విద్యుత్ కాంతులు అదనపు శోభను ఇచ్చాయి.

వేడుకల్లో గవర్నర్ సంయుక్త కార్యదర్శి శశికిరణ్ కోమండూర్ , ఉప కార్యదర్శి పల్లవి , ప్రెస్ సెక్రెటరీ మామిండ్ల దశరథం ,అధికారులు , ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు .

సంక్షేమ గురుకులాల్లో సరుకుల కొరతకు తావులేకుండా పటిష్ఠ పర్యవేక్షణ

- **పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాల్లో బఫర్ స్టాక్ తప్పనిసరి**
- **సరఫరా వ్యవస్థపై నిరంతర పర్యవేక్షణ..**
- **నెలవారీ నివేదికలు సమర్పించాలి**
- **విద్యార్థుల కిట్ల పంపిణీపైనా ప్రత్యేక నివేదిక ఇవ్వాలి**
- **సమస్యల పరిష్కారంలో జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలి:**
- **అధికారులను ఆదేశించిన**
- **సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

హైదరాబాద్: అక్టోబర్ 15 జన తెలంగాణ

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాల్లో విద్యార్థులకు అవసరమైన నిత్యావసర సరుకుల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గురువారం ఆదేశించారు.

సరుకుల సరఫరా, నిల్వలు, పంపిణీ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐ సొసైటీ, టీజీటీడబ్ల్యూఆర్ఈఐ సొసైటీల కార్యదర్శులను ఆదేశించారు. సంబంధిత సొసైటీల పరిధిలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాలకు నిత్యావసర సరుకుల సరఫరా కోసం టెండర్ల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో.. ఇకపై సరఫరా వ్యవస్థపై మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు.

విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా సరుకులు అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళికతో బఫర్ స్టాక్ నిర్వహించాలని స్పష్టం చేశారు.

నెలవారీ నివేదిక తప్పనిసరి

సరుకుల సరఫరా, నిల్వల పరిస్థితి, క్షేత్రస్థాయి తనిఖీల్లో గుర్తించిన అంశాలు, సరుకుల నాణ్యత లేదా లభ్యతపై వెలువడే ప్రతికూల వార్తా కథనాలు, వాటిపై తీసుకున్న దిద్దుబాటు చర్యల వివరాలతో కూడిన సమగ్ర నెలవారీ నివేదికను సమర్పించాలని మంత్రి ఆదేశించారు.

విద్యార్థుల కిట్లపై ప్రత్యేక పర్యవేక్షణ

విద్యార్థులకు అందజేసే కిట్ల కొనుగోలు, సరఫరా, పంపిణీ ప్రక్రియను కూడా ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు. ఏయే జిల్లాల్లో, ఏయే సంస్థల్లో ఎంతమంది విద్యార్థులకు కిట్లు అందాయి, ఇంకా ఎక్కడెక్కడ పంపిణీ పూర్తి కావాల్సి ఉంది తదితర వివరాలతో సంస్థల వారీగా, జిల్లాల వారీగా నెలవారీ నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్లతో సమన్వయం

సరుకుల సరఫరాకు సంబంధించి తలెత్తే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి తక్షణమే పరిష్కరించాలని మంత్రి సూచించారు. ఇందుకోసం సంబంధిత జిల్లా కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

సరుకుల సరఫరా, నిల్వలు, నాణ్యత, పంపిణీ తదితర అంశాల్లో ప్రభుత్వ స్థాయిలో జోక్యం అవసరమైన తీవ్రమైన సమస్యలు ఏవైనా తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, సౌకర్యాల విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. సంక్షేమ గురుకులాల్లో విద్యార్థులకు అవసరమైన సరుకులు నిరంతరాయంగా, నాణ్యతతో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

- **పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అండగా ఉంటుంది**
- **సింగిల్ విండో ద్వారా అనుమతులు..**
- **భూమి, విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తాం**
- **పారిశ్రామికవేత్తలకు గార్డియన్‌గా ఉంటాను**
- **రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములుగా నిలవాలి**
- **సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భరోసా**
- **సమాఖ్య గ్లోబల్ బిజినెస్ మీట్--2026లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

హైదరాబాద్ అక్టోబర్ 15 జన తెలంగాణ

"తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి.. మీ అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుంది. పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో అనుమతులు, భూమి, విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తాం. హైదరాబాద్ పెట్టుబడులకు అత్యంత సురక్షితమైన, అనుకూలమైన గమ్యస్థానం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలి" అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్‌కు తాను గార్డియన్‌గా వ్యవహరిస్తానని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడే పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

హైటెక్స్‌లో నిర్వహించిన సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్ గ్లోబల్ బిజినెస్ మీట్--2026లో ఆయన మాట్లాడుతూ, సంపద సృష్టికర్తలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.

పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను సింగిల్ విండో విధానం ద్వారా అందించడంతోపాటు, పారిశ్రామిక పార్కుల ద్వారా భూమి, అవసరమైన విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. శాంతిభద్రతలు, మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, అనుకూలమైన వ్యాపార వాతావరణం హైదరాబాద్‌ను పెట్టుబడులకు అత్యంత అనువైన గమ్యస్థానంగా నిలుపుతున్నాయని పేర్కొన్నారు.

తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు అనేక అనుకూలతలు ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి వివరించారు. దేశంలో భౌగోళికంగా అనువైన ప్రాంతంలో ఉండటం, పారిశ్రామిక అవసరాలకు తగిన భూమి అందుబాటులో ఉండటం, మెరుగైన మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థల ద్వారా అభివృద్ధి చెందిన నైపుణ్యవంతమైన మానవ వనరులు రాష్ట్రానికి ప్రధాన బలాలని అన్నారు. హైదరాబాద్ వాతావరణం, బహుభాషా సంస్కృతి, వివిధ ప్రాంతాల ప్రజలను ఆదరించే సంప్రదాయం కూడా పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంటాయని చెప్పారు.

ప్రాచీన కాలం నుంచి హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపారులను, పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని, మారుతున్న



ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం మరిన్ని పెట్టుబడులను తీసుకురావడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని వివరించారు.

మూడు ప్రాంతాలుగా అభివృద్ధి ప్రణాళిక

హైదరాబాద్ పరిసర ప్రాంతాల అభివృద్ధికి కోర్ అర్బన్ రీజియన్ (కోర్), పెరి అర్బన్ రీజియన్ (ఫ్యూర్), రూరల్ అగ్రికల్చర్ రీజియన్ (రేర్) విధానాల ద్వారా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. కోర్ అర్బన్ ప్రాంతంలో ఐటీ, మౌలిక సదుపాయాలు, సేవారంగానికి ప్రాధాన్యమిస్తామని చెప్పారు. పెరి అర్బన్ ప్రాంతంలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక క్లస్టర్లను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్డు, భవిష్యత్తులో నిర్మించనున్న రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రాంతాన్ని అనుసంధానిస్తూ రేడియల్ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఇప్పటికే 21 రేడియల్ రోడ్లకు సంబంధించి మంజూరు, రూపకల్పన ప్రక్రియ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ రహదారుల అనుసంధానంతో ఫార్మా, బయోటెక్నాలజీ, విద్య, సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాలకు ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేసే అవకాశం ఏర్పడుతుందని వివరించారు. రూరల్ అగ్రికల్చర్ రీజియన్‌లో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను పెద్దఎత్తున ప్రోత్సహించేందుకు అవసరమైన వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక వనరులకు విలువ జోడించే పరిశ్రమలు ఏర్పాటు కావడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని పేర్కొన్నారు.

సంపద సృష్టిలో పారిశ్రామికవేత్తలదే కీలక పాత్ర

మారుతున్న ఆర్థిక పరిస్థితుల్లో సంపద సృష్టికి వ్యవసాయంతోపాటు పరిశ్రమలు, సేవారంగం కీలకంగా మారాయని ఉప ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో వ్యవసాయ రంగం వాటా సుమారు 16 శాతం ఉండగా, పరిశ్రమలు, సేవారంగం కలిపి ఆర్థిక వ్యవస్థకు ప్రధానంగా దోహదపడుతున్నాయని వివరించారు. సేవారంగం వాటా సుమారు 65 శాతంగా ఉందని, పారిశ్రామిక రంగం కూడా ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు.

ఫార్మా, కోర్ ఇండస్ట్రీలు, ఆక్వా, ఎగుమతులు, దిగుమతులు, ఐటీ, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు వంటి విభిన్న రంగాల్లో ఉన్న వ్యాపారవేత్తలు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మరింతగా తోడ్పడాలని పిలుపునిచ్చారు. సంపద సృష్టించేవారికి ప్రతి రాష్ట్రం, ప్రతి సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. పారిశ్రామికవేత్తలు ఎదగడంతోపాటు రాష్ట్రానికి ఉపాధి, పెట్టుబడులు, ఆదాయం పెరగడానికి దోహదపడాలని ఆకాంక్షించారు.

పరిశ్రమలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సహా రాష్ట్ర మంత్రివర్గం మొత్తం పెట్టుబడిదారులకు అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. పరిశ్రమల స్థాపనలో ఎదురయ్యే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

పెట్టుబడులకు అవసరమైన అనుమతులు, భూమి, విద్యుత్, నీరు వంటి సదుపాయాల కల్పనలో ప్రభుత్వ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. రాజకీయాలు, వ్యాపారం, సినీ పరిశ్రమ, వ్యవసాయం, ఐటీ, ఏరోస్పేస్, రక్షణ రంగం తదితర అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడుతుందని చెప్పారు.

అందరినీ కలుపుకొని అభివృద్ధి సాధించాలి

సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా, అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు అందాలని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. పారిశ్రామికవేత్తలు తమ అనుభవం, పరిజ్ఞానాన్ని ఇతర వర్గాలతో పంచుకోవాలని, కొత్తగా వ్యాపారాలు ప్రారంభించాలనుకునే వారికి మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. సమాఖ్య వంటి సంస్థల ద్వారా ఈ తరహా కార్యక్రమాలకు వేదికలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఒక వర్గం మాత్రమే అభివృద్ధి చెందడం సంపూర్ణ ప్రగతి కాదని, తమతోపాటు మరో పదిమందిని ముందుకు తీసుకెళ్లినప్పుడే సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పెట్టుబడిదారులు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రభుత్వం కూడా వారితో కలిసి పనిచేస్తుందని భరోసా ఇచ్చారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలకు స్వాగతం పలికిన భట్టి విక్రమార్క, వ్యాపారాలు విస్తరించుకుంటూ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, ఉపాధి కల్పనకు సహకరించాలని కోరారు.

అసెంబ్లీలో బతుకమ్మ సంబరాలు.

ఆటపాటలతో సందడి చేసిన మహిళా ఉద్యోగులు.
ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ డాక్టర్ బల్మూర్ వెంకట్.



హైదరాబాద్ అక్టోబర్ 15 జన తెలంగాణ

ఈ సందర్భంగా బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ. ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలిపారు.

ప్రపంచంలో తెలంగాణకే ప్రత్యేకమైన....ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను భావితరాలకు, తెలిపేలా అందరూ కృషి చేయాలని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ విశిష్టతను విశ్వవ్యాప్తం చేసేందుకు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహిస్తోందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో శాసనమండలి కార్యదర్శి, శాసనసభ కార్యదర్శి, అసెంబ్లీ అధికారులు, మహిళా ఉద్యోగులు పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు.

వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల మీజ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లాల సన్నాహక సమావేశానికి హాజరైన: మంత్రులు, ఎంపీ చామల



హైదరాబాద్ అక్టోబర్ 15 జన తెలంగాణ

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేసే దిశగా నేడు వరంగల్‌లో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లాల సన్నాహక సమావేశం జరిగింది. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిలి గారి అత్యధిక మెజారిటీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు కార్యాచరణను రూపొందించారు.

ఈ సన్నాహక సమావేశంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీతక్క భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ చామల మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను, పట్టభద్రులు, యువత సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించి శాసనమండలికి పంపాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేం నరేంద్ర రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన గౌరవ శాసనసభ్యులు (ఎమ్మెల్యేలు), పార్లమెంట్ సభ్యులు (ఎంపీలు), కాంగ్రెస్ పార్టీ జిల్లాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు మరియు ముఖ్య నాయకులు విశేషంగా పాల్గొన్నారు.

నీరు, విద్యుత్ కొరత తప్పదు.. యాసంగిలో వరి సాగు వద్దు: సీఎం రేవంత్



హైదరాబాద్: ఎల్‌నినో విషయంలో శాస్త్రవేత్తలు ఊహించినట్లుగానే పరిస్థితులు చేయిదాటి పోయేలా ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నీరు, విద్యుత్ కొరతను తీవ్రంగా ఎదుర్కోబోతున్నట్లు తెలిపారు. ప్రజల దైనందిన కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు, రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎల్‌నినో పరిస్థితులపై మంత్రులతో చర్చించిన అనంతరం మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. యాసంగిలో ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

వరి సాగు వాయిదా వేసుకోండి..

"గతేడాది ఈ సమయానికి రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లలో కలిపి 400 టీఎంసీలకుపైగా నీళ్లు అందుబాటులో ఉన్నాయి. ఈ ఏడాది 209 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. ఈ నీళ్లనే పొదుపుగా వాడుకోవాలి. వచ్చే ఎనిమిది నెలలు అత్యంత కీలకం. మళ్లీ వర్షాలు వచ్చేవరకు అందరూ జాగ్రత్తగా ఉండాలి. ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే వాడుకోవాల్సిన పరిస్థితి ఉంది. హైదరాబాద్‌కు నీరందించే జలాశయాలూ ఎండిపోతున్నాయి. రైతులు పెద్దమనసు చేసుకుని.. ఒక వరి సీజన్‌ను వాయిదా వేసుకోవాలి. యాసంగిలో వరి పంట వేయొద్దు. రైతులను ఆదుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం.

కేంద్రం ఆదుకోవాలి..

ఎండల తీవ్రత వల్ల విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగింది. సగటుపై అదనంగా 5 వేల మెగావాట్ల విద్యుత్ వాడకం పెరిగింది. అక్టోబరులో ఈ స్థాయి విద్యుత్ వినియోగం చరిత్రలో ఎప్పుడూ లేదు. మార్కెట్‌లో విద్యుత్ ఏ ధరకు దొరికినా కొనేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రానికి అదనపు విద్యుత్ ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నాం. విద్యుత్‌పై ఇచ్చే సబ్సిడీలను పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఎల్‌నినో కష్ట కాలంలో రాష్ట్రాలను కేంద్రం ఆదుకోవాలి. కేంద్ర-రాష్ట్ర ప్రాయోజిత పథకాల్లో కేంద్ర నిధుల వాటా పెంచాలి.

విపక్షాలు కలిసి రావాలి..

సమస్యను పరిష్కరించేందుకు కేబినెట్ సబ్‌కమిటీ వేస్తున్నాం. దసరా తర్వాత ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో అఖిలపక్ష భేటీ నిర్వహిస్తాం. కేంద్రం నుంచి అధిక నిధులు పొందేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించాం. విపక్షాలు కూడా రాజకీయం చేయకుండా ప్రభుత్వంతో కలిసి రావాలి. ప్రకృతి విపత్తును జయించేందుకు అందరి సహకారం కావాలి. దుష్ప్రచారాలను నమ్మకుండా అందరూ సంయమనంతో ఉండాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం అక్టోబర్ 16, 2026

కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి





దేవీపట్నం: మండలం ఇందుకూరుపేటలో తెలుగుదేశం కార్యాలయంలో గురువారం కూటమి నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది.రంపచోడవరం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు కూడుపూడి సత్తిబాబు నేతృత్వంలో, మండల అధ్యక్షుడు గొల్ల చంటిబాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు.సత్తిబాబు మాట్లాడుతూ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో అధిష్టానం నిర్ణయం మేరకు టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి బలపరిచిన అభ్యర్థులనుగెలిపించాలని, నాయకులుసమన్వయంతో పని చేసి అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలని పిలుపునిచ్చారు.
సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, వంతల రాజేశ్వరి, చిన్నం బాబు రమేష్, కోసూరి కాశీ విశ్వనాథ్ రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఈకబుల్లి కొండలదొర, జనసేన ఇంచార్జ్ కుర్ల రాజశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు గొల్ల చంటిబాబు, చారపు వెంకటరాయుడు, కారం రామన్నదొర తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కోట మైసమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ



ఎమ్మెల్యే రాందాస్ నాయక్

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలోని శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానంలో జరగనున్న శరన్నవరాత్రి ఉత్సవాలు, దసరా జాతర పోస్టర్లను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గురువారం ఆవిష్కరించారు.ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభిరామారావు, ఈవో కె. వెంకటయ్యతో కలిసి ఎమ్మెల్యే ఉత్సవ పత్రికలను విడుదల చేశారు.జాతర ఏర్పాట్లు, భక్తులకు కల్పిస్తున్న తాగునీరు, క్యూలైన్లు, రవాణా, భద్రతా సౌకర్యాలను నిర్వాహకులు వివరించారు. నవరాత్రుల్లో అమ్మవారికి రోజూ ప్రత్యేక అలంకారాలు, పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.
అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ఉత్సవాలు వైభవంగా జరగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు ముందడుగు వేయండి!



ఖమ్మం--నల్గొండ--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అనుచరుడు గుడిపూడి తిరుమలరావు పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తుకు నవంబర్ 6 చివరి తేదీ కావడంతో అర్హులైన పట్టభద్రులు గడువులోగా నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకుని తన హక్కును వినియోగించుకోవాలని తిరుమలరావు పిలుపునిచ్చారు.

క్రీడల్లో నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



నడిగూడెం: దసరా సందర్భంగా ఆర్ స్క్వేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడిగూడెంలో తెలంగాణ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు.
గురువారం టోర్నమెంట్‌ను కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, సర్పంచ్ దున్న శ్రీనివాస్, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రేపాల రాకేష్, ఎస్సై తేజస్విని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఉన్నారని, వారిని ప్రోత్సహించేందుకే టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత టోర్నమెంట్లలో పాల్గొని ప్రతిభ చాటుకోవాలని, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణిస్తేనే జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చని సూచించారు.నడిగూడెం జూనియర్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ పోస్టు భర్తీకి కృషి చేస్తామని మార్కెట్ చైర్మన్ హామీ ఇచ్చారు. దాతలను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, మాజీ సర్పంచ్ నూనె నాగన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్క బిక్షపతి, నాయకులు పల్లపు శ్రీనివాస్, నిర్వాహకులు సతీష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పూలతో పేర్చిన బతుకమ్మ లు ఆటపాటలతో మహిళల సందడి

కోటగిరి గ్రామ సర్పంచ్ బర్ల మధుకర్





కోటగిరి మండల కేంద్రంలోని కోటగిరిలో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు మరి తెలంగాణసంస్కృతి, సంప్రదాయాల కు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు కోటగిరి మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగనుపురస్కరించుకుని మహిళలు, యువతులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ పండుగలలో పాల్గొన్న కోటగిరి గ్రామ సర్పంచ్ బర్ల మధుకర్ ఆటపాటలతో పాటలు పాడుతూ సంప్రదాయ బద్ధంగా ఆటపాటలతో సందడి చేశారు.పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు వలయంగా తిరుగుతూ ఆడిన ఆటలు, ఆలపించిన జానపద గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పత నాన్ని చాటి చెప్పారు ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ జరుపుకునే బతుకమ్మ పండగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను కోటగిరి సర్పంచ్ బర్ల మధుకర్, మండలంలోని సర్పంచ్ బర్ల మధుకర్ గ్రామస్తులు, మహిళలు పాలుగోన్నారు.

కొత్త గోల్ తండా గ్రామంలో ఘనంగా దుర్గమ్మ తల్లి కుంకుమ పూజ





అనంతగిరి మండల పరిధిలోని కొత్త గోల్ తండా గ్రామంలో దుర్గమ్మ తల్లి కుంకుమ పూజను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దుర్గమ్మ తల్లికి కుంకుమ సమర్పించి తమ కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.
అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో, స్థానిక సర్పంచ్ బోడానంద, ఉప సర్పంచ్, తేజావత్ జ్యోతి లచ్చు, శ్రీ ధర్మశాస్త్ర యూత్ సభ్యులు, వార్డు మెంబర్లు, యువకులు, భక్తిపారవశ్యంతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

బోధన్ ఆర్ టి సి ఉద్యోగుల ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ వేడుకలు



బోధన్ పట్టణంలోని ఆర్ టి సి ఉద్యోగుల ఆధ్వర్యమంలో ఘనంగా బతుకమ్మ పండుగను నిర్వహించారు బోధన్ డిపో సెకక్రెట్రి సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో డిపో లో ఉద్యోగాలు చేసే మహిళా ఉద్యోగులు అందరు ఉత్సాహముతో పాల్గొని బతుకమ్మ పాటలపైన తెలంగాణ సాంప్రదాయ నృత్యాలు చేసి అలరించినరుఈ కార్యక్రమంలో బోధన్ డిమ్ విశ్వానాత్, డిపో సి ఐ మరియు ఏ డి సి లు పాల్గొన్నారు

గ్రాడ్యుయేట్లు ఓటరుగా నమోదు చేసుకోండి

మోర్తాల వెంకట్ రెడ్డి

చింతలపాలెం : మండలంలో అర్హులైన గ్రాడ్యుయేట్లందరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు మోర్తాల వెంకట్ రెడ్డి కోరారు. 2023 నవంబర్ నాటికి డిగ్రీ లేదా తత్సమాన అర్హత పూర్తి చేసిన వారు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, నమోదుకు నవంబర్ 6, 2026 చివరి తేదీ అని తెలిపారు.
కావాల్సిన పత్రాలు: ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, డిగ్రీ సర్టిఫికెట్, పాస్‌పోర్టు సైజు ఫొటో, మొబైల్ నంబర్.
వెబ్‌సైట్: http://ceotelangana.nic.in



గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి సంఘం బలోపేతం చేయాలి



తొర్రూర్ :గ్రామీణ వైద్యులు సంఘటితంగా ఉండి సమస్యల పరిష్కారానికి సంఘాన్ని బలోపేతం చేయాలని ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు మల్లేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటాచారి అన్నారు.గురువారం తొర్రూరు పట్టణ కేంద్రంలో నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య, ఉపాధ్యక్షుడు గడ్డం రాజమౌళి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి తొర్రూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గద్దల వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మన్యం వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా కొమ్మనబోయిన యాకయ్య, కోశాధికారిగా మంగళపల్లి ప్రకాష్‌లను ప్రకటించారు.
సంఘటితంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకుంటూ సంఘ బలోపేతానికి కృషి చేస్తామని నూతన కమిటీ ప్రమాణం చేసింది. సమావేశంలో గ్రామీణ వైద్యులు జిలకర నాగన్న, నిమ్మల శీను, మదనాచారి, అబ్దుల్లా, పల్లె రవి, రాము గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్ లో సుప్రజ హాస్పిటల్ ప్రారంభం.



హైదరాబాద్ మియాపూర్ ఆల్విన్ ఎక్స్ రోడ్ లోని నూతనంగా ఏర్పాటు చేసిన సుప్రజ హాస్పిటల్ ఈ సందర్భంగా పారామెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ (పి ఎం ఎల్ టి ఏ) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పులసరి వీరయ్య ఆదేశాల మేరకు పారామెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ (పి ఎం ఎల్ టి ఏ) రాష్ట్ర ఎలక్ట్రాన్ మీడియా ఇంచార్జ్ టి. మధువన్ మేనేజింగ్ డైరెక్టర్ సిగ విజయ్ కుమార్ గౌడ్ కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు శుభాకాంక్షలు తెలిపారు సుప్రజ హాస్పిటల్స్ మార్కెటింగ్ ఏజీఎం మల్లేష్ కి శాలువాతో సన్మానించారు

మేకరబోయిన వీరయ్య మృతి బాధాకరం

మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



మోతె మండలం సర్వారం గ్రామానికి చెందిన మేకరబోయిన వీరయ్య మృతి బాధాకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.గురువారం సర్వారం గ్రామంలో వీరయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరయ్య మృతి కుటుంబానికి తీరని లోటని, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మోతె మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఏలూరు వెంకటేశ్వరరావు, సర్పంచ్ మూడ్ నగేష్, ఉప సర్పంచ్ మల్సూర్ గౌడ్, నాయకులు మిక్కిలినేని సతీష్, వడ్డె మల్సూర్, మేకరబోయిన శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

కోదాడ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.వర్షాభావం, సాగునీటి కొరతతో పంటలు ఎండిపోయి పెట్టుబడులు వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేసి నష్టపరిహారం అందించాలని, సాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు.వ్యవసాయ పనులు తగ్గి రైతు కూలీలు ఉపాధి కోల్పోతున్నారని, వారికి ఆర్థిక సహాయం అందించాలని, రైతుబంధు, రైతు భరోసా, రుణమాఫీ పథకాలలో సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ మడికొండ సత్యసాయి గార్డెన్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొన్నారు.పాలకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, టీపీసీసీ నాయకులు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం అక్టోబర్ 16, 2026



రామోజీ ఫిల్మ్ సిటీలో డ్రాగన్ యాక్షన్

'డ్రాగన్' అవతారంలో అలరించడానికి సన్నద్ధమవుతున్నారు అగ్రహీరో ఎన్టీఆర్. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్నారు. రుక్మిణీ వసంత్ కథానాయిక. గాయం కారణంగా కొన్ని రోజులుగా ఎన్టీఆర్ షూటింగ్ నుంచి విరామం తీసుకున్నా.. ఈ సినిమా చిత్రీకరణ మాత్రం ఎలాంటి అంతరాయం లేకుండా శరవేగంగా జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడాయన గాయం నుంచి కోలుకొని మళ్లీ సెట్లోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన టాకీ పార్ట్ సన్నివేశాల్ని రామోజీ ఫిల్మ్ సిటీలో చిత్రీకరిస్తున్నారు. ఎన్టీఆర్‌తో పాటు ఇతర తారాగణంపై ఈ సీక్వెన్స్‌ను తెరకెక్కిస్తున్నట్లు చిత్రవర్గాలు తెలిపాయి. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇందులో అనిల్ కపూర్, బిజూ మేనన్, ఖుష్బూ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎన్టీఆర్.. లూగర్ అనే శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.

దీపికా పదుకొణె డిమాండ్‌లో తప్పేముంది?:

8 గంటల పనిపై 'దృశ్యం 3' నటి

సినిమా సెట్లో రోజుకు 8 గంటలు మాత్రమే పని అనే డిమాండ్ మరోసారి తెరపైకి వచ్చింది. ప్రముఖ నటి దీపికా పదుకొణె గతంలో ప్రభాస్ సినిమా 'స్పిరిట్'తో పాటు 'కల్కి' సీక్వెల్ నుంచి తప్పుకొన్నప్పుడు దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరిగిన సంగతి తెలిసిందే. 8 గంటల వర్క్ షెడ్యూల్‌కు ఆయా నిర్మాణ సంస్థలు అంగీకరించకపోవడం వల్లే దీపిక వైదొలగినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. తాజాగా ఈ అంశంపై 'దృశ్యం 3: ది కంక్లూజన్' నటి ఇషితా దత్తా స్పందిస్తూ దీపికకు మద్దతుగా నిలిచారు. పిల్లలున్నవారికే వర్క్-లైఫ్ బ్యాలెన్స్ ఎంత కష్టమో తెలుస్తుందంటూ ఇద్దరు బిడ్డలకు తల్లైన ఇషితా వ్యాఖ్యానించారు."దీపికా పదుకొణె డిమాండ్ సహేతుకమైనదే. రోజుకు 8 గంటలే పని చేయాలా లేక అంతకన్నా ఎక్కువ సమయం కేటాయించాలా అన్నది వ్యక్తిగత ఎంపిక. దానికి నిర్మాణ సంస్థలు అంగీకరించొచ్చు లేదా 'నో' చెప్పొచ్చు. కానీ అలా అడగడాన్నే తప్పుగా చిత్రీకరించడం, క్రమబద్ధమైన షెడ్యూల్స్ కోసం అడిగినవారిని విమర్శించడం సరికాదు" అని ఇషితా అన్నారు. గతంలో తాను కూడా చాలా సార్లు ఎక్కువ గంటలు పనిచేశానని, అయితే తల్లయిన తరువాత నిర్మాతలు తన పరిస్థితిని



అర్థం చేసుకొని త్వరగానే సెట్ నుంచి పంపించేస్తున్నట్లు ఆమె చెప్పారు.

దశావతారాల గుడి నేపథ్యంలో.... హైందవ

"ఇప్పుడున్న పరిస్థితుల్లో థియేట్రికల్‌గా ప్రత్యేకమైన అనుభవాన్ని పంచే సినిమాలు ఎంతో ముఖ్యం. అది దృష్టిలో ఉంచుకుని తీసిన సినిమానే 'హైందవ'. ప్రేక్షకులకు ఓ సరికొత్త అనుభూతిని పంచుతుంది" అన్నారు బెల్లంకొండ సాయిశ్రీనివాస్. ఆయన కథానాయకుడిగా... లుధీర్ భైరెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమే 'హైందవ'. సంయుక్త కథానాయిక. మూన్‌షైన్ పిక్చర్స్ పతాకంపై మహేశ్ చందు నిర్మిస్తున్నారు. నవంబరు 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో టీజర్ ఆవిష్కరణ వేడుక జరిగింది. దర్శకుడు మాట్లాడుతూ "దశావతారాల గుడి నేపథ్యంలోని కథ ఇది. నడవలేని విగ్రహాలు ఈ కథని నడిపిస్తాయి. విగ్రహాలకూ, ఓ పోలీసు అధికారికీ మధ్య ఏం జరిగిందనేది ఆసక్తికరం. దశావతారాలపై సినిమా చేయడం నా అదృష్టంగా భావిస్తున్నా" అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొడక్షన్ డిజైనర్ డి.కామేశ్ పాల్గొన్నారు.



బాధ్యతలు చేపట్టిన సావిత్రి

"అబ్జెక్షన్ ఓవర్‌రూల్డ్..! సావిత్రి బాధ్యతలు చేపట్టారు.. అది కూడా అద్భుతమైన శైలిలో" అంటూ 'సత్యవాన్ సావిత్రి' ప్రపంచాన్ని పరిచయం చేసింది చిత్రబృందం. కీర్తిసురేశ్, దర్శకుడు మిస్కిన్ ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న చిత్రమిది. ప్రవీణ్ ఎస్.విజయ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్.శక్తివేల్ నిర్మిస్తున్నారు. బాల శరవణన్, శిల్పా మంజునాథ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా నవంబరు 20న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఈ చిత్ర టీజర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. 'ఒకవేళ మీకు ఈ కేసులో ఏకపక్షంగా



తీర్పు ఇవ్వమని రూ.పదిలక్షలు లంచం ఇస్తే.. మీరు అది ఎక్కడ తీసుకుంటారు' అంటూ కీర్తి కోర్టురూమ్‌లో అడిగిన ప్రశ్నతో ప్రారంభమైన టీజర్ ఆద్యంతం వినోదభరితంగా సాగుతోంది. చివరిగా 'నాకు 'లా' అంటే చాలా ఇష్టం. పెద్ద న్యాయవాది అవ్వాలని ఆశపడి చదివాను. నా జీవితంలో ఒకే ఒక్క ఆశయం.. మార్కండేయ సర్‌లాగా లాయర్ అవ్వాలి' అనే డైలాగ్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకుందీ టీజర్.



హిందీలో... ఓ ప్రేమకథతో!

తెలుగు, తమిళ భాషల్లో వరుసగా సినిమాలు చేస్తున్న కృతిశెట్టి త్వరలోనే హిందీలో కథానాయికగా పూర్తిస్థాయి చిత్రం చేయబోతున్నారు. అదొక ప్రేమకథతో తెరకెక్కనుంది. విధి ఘోడ్‌గావ్‌కర్ దర్శకత్వం వహించనున్న ఆ చిత్రంలో హీరో ఎవరనేది ఇంకా ఖరారు కాలేదు. కానీ సినిమాకి మాత్రం రంగం సిద్ధమైంది. ముంబయిలోనే పుట్టి పెరిగిన కృతిశెట్టి 'ఉప్పెన' సినిమాతో తెలుగు తెరకు పరిచయమయ్యారు. తొలి చిత్రంతోనే ఘన విజయాన్ని అందుకోవడంతో అమె వెనుదిరిగి చూడలేదు. తెలుగుతోపాటు, తమిళంలోనూ పలువురు అగ్ర కథానాయకుల సరసన నటించే అవకాశాన్ని సొంతం చేసుకున్నారు కృతి. ప్రస్తుతం అమె తెలుగులో 'జనవరి 12 విడుదల' చిత్రంలో నటిస్తున్నారు. 'ఉప్పెన' తర్వాత ఆ స్థాయి విజయం దక్కకపోయినా అవకాశాలకు మాత్రం కొదవ లేదు. మరి హిందీలో సందడి చేయనున్న అమె అక్కడ ఏ స్థాయిలో ప్రభావం చూపిస్తారో వేచి చూడాల్సిందే.



అమ్మ కదిలి వచ్చేనమ్మా

నవరాత్రి ఉత్సవాలతో ముడిపడిన అమ్మవారి గీతంతో 'భరతవర్ష' సినిమా సంగీత ప్రచారం ఊపందుకుంది. 'అమ్మ కదిలి వచ్చేనమ్మా...' అంటూ సాగే ఈ పాటలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడుతోంది. గోపీచంద్ కథానాయకుడిగా... సంకల్ప్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమే 'భరతవర్ష'. రీతూవర్మ కథానాయిక. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాసా చిట్టూరి నిర్మిస్తున్నారు. చివరి దశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమాలోని తొలి గీతం ఇప్పటికే విడుదలైంది. 'అమ్మ కదిలి వచ్చేనమ్మా...' అంటూ సాగే ఈ చిత్రంలోని రెండో పాట బుధవారం విడుదలైంది. అనుదీప్ దేవ్ స్వరకల్పనలోని ఈ గీతాన్ని కల్యాణ్ చక్రవర్తి త్రిపురనేని రచించగా, స్కంద వెలువలి ఆలపించారు. ప్రస్తుత సందర్భానికి తగ్గట్టుగానే నవరాత్రి ఉత్సవాలతో ముడిపడిన గీతమిది. భారీ హంగులతో తెరకెక్కించారు. దుర్గాదేవి తొమ్మిది దివ్య రూపాల్ని కూడా ఈ పాటలో చూపించారు. "ఇదొక చారిత్రక కథతో రూపొందుతున్న చిత్రం. గోపీచంద్ శక్తిమంతమైన పాత్రలో కనిపిస్తారు. ఏడో శతాబ్దపు భారతదేశాన్ని ప్రతిబింబిస్తూ సాగే ఈ కథ కోసం... అప్పటి ప్రపంచాన్ని పక్కాగా తీర్చిదిద్ది చిత్రీకరణ చేసింది చిత్రబృందమ"ని నిర్మాణ వర్గాలు తెలిపాయి.

రివ్యూ: జైలర్2... రజనీకాంత్ బ్లాక్‌బస్టర్ మూవీ సీక్వెల్ ఎలా ఉంది?

రజనీకాంత్ నటించిన 'జైలర్' బాక్సాఫీస్ వద్ద ఎంతటి ఘన విజయాన్ని సాధించిందో అందరికీ తెలిసిందే. రజనీ స్టైల్, యాక్షన్, నెల్సన్ టేకింగ్ అలరించాయి. ఇప్పుడు ఆ సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన చిత్రం 'జైలర్2'.) మరి ఈ మూవీ ఎలా ఉంది? తొలి భాగాన్ని మించి అలరించేలా ఉందా?

కథేంటంటే..

తనయుడిని కోల్పోయిన టైగర్ ముత్తువేల్ పాండ్యన్ (రజనీకాంత్) అలియాస్ జైలర్ తన కుటుంబానికి అన్నీ తానై సాధారణ జీవితం గడుపుతుంటాడు. మరోవైపు వర్మ (వినాయకన్)ని హత్య చేసింది ఎవరో కనిపెట్టి, అతన్ని మట్టుబెట్టాలనే ప్రయత్నంలో ఉంటాడు విగ్రహాల ముఠాలో కీలకమైన దిలీప్ (సూరజ్ వెంజరమూడు). ముత్తువేల్ పాండ్యన్ కూడా దిలీప్‌ని బయటకు లాగి, ఈ ముఠా వెనక ఎవరున్నారో తేల్చాలనుకుంటాడు. అలా లోకల్ రౌడీ అయిన మూర్తి (నమో నారాయణ)తో కలిసి దిలీప్ వరకూ వెళతాడు టైగర్ ముత్తువేల్. దిలీప్, టైగర్ ఒకరికొకరు ఎదురు పడ్డాక ఏం జరిగింది?దిలీప్ వెనక ఉంటూ, విగ్రహాల ముఠాని నడుపుతున్న బోధి కల్పక్ (ఎస్.జె.సూర్య) ఎవరు?కలుగులో దాక్కున్న అతన్ని, అతని కుటుంబాన్నీ జైలర్ ఎలా తనవరకూ పిలిపించుకున్నాడు? ఆ తర్వాత జరిగిన పరిణామాలేమిటి? ఈ కథలో కాంత (విద్యాబాలన్) ఎవరు?జైలర్‌కు ఓ సైన్యంలా నిలిచిన నరసింహా (శివ రాజ్‌కుమార్) మ్యాథ్యూ (మోహన్‌లాల్), కామ్‌దేవ్ (జాకీ ష్రాఫ్)లకు తోడు రోడీ (హృతిక్ రోషన్) ఈసారి ఎలా సాయం చేశాడు? తదితర విషయాలు తెరపై చూసి తెలుసుకోవల్సిందే.



ఎలా ఉందంటే

అంతకుముందు సినిమాలకు భిన్నంగా రజనీకాంత్‌ని వయసుకు తగ్గట్టుగా చూపిస్తూనే... ఆయన ఇమేజ్‌ని పక్కాగా వాడుకుంటూ 'జైలర్' తీశారు నెల్సన్ దిలీప్‌కుమార్. శక్తిమంతమైన కథానాయకుడి పాత్ర, అందుకు దీటైన అతిథి పాత్రలు, కావల్సినంత ఇతరత్రా గ్లామర్‌తోనూ అదొక మరపురాని వాణిజ్య చిత్రంగా నిలిచిపోయింది. రజనీ ఇమేజ్ ఉంది కదాని పూర్తిగా ఆయనపైనే ఆధారపడకుండా తన మార్క్ డార్క్ కామెడీని జోడిస్తూ నెల్సన్ ఆ చిత్రాన్ని తీశారు. అలా అన్నీ తోడవడంతోనే ఆ చిత్రం ఆ స్థాయి విజయాన్ని సొంతం చేసుకుంది. దానికి కొనసాగింపు అంటే భారీ స్థాయిలో అంచనాలు ఏర్పడటం సహజం. అది దృష్టిలో ఉంచుకునే కామెడీ, మాస్ అంశాలు, ఎలివేషన్లు, భావోద్వేగాలు... ఇలా అన్నీ పక్కాగా ఉండేలా, ఏ విషయంలోనూ తక్కువ కాకుండా ఈసారి మరింత జాగ్రత్తపడ్డాడు నెల్సన్. కాకపోతే తొలి భాగం టెంప్లేట్‌లోనే సినిమా సాగింది. దానికితోడు ఈసారి బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ తోడైనా ప్రథమార్ధం స్థాయిలో అతిథి పాత్రలు ప్రభావం చూపించలేదు. అయినా సరే, ఎక్కడా ఆసక్తిని మాత్రం కోల్పోకుండా చివరికి సినిమా పైసా వసూల్ అనే భావన కలగజేస్తుంది.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

“క్రేజీ కల్యాణం” ఈ పండక్కి ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేసే ఒక క్రేజీ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ - హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్

జన తెలంగాణ సినిమా

‘నవరసరాయ’ డా. నరేష్ విజయ కృష్ణ, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉద్దెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా “క్రేజీ కల్యాణం”. ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. దసరా పండుగ సందర్భంగా ఈ నెల 16న “క్రేజీ కల్యాణం” సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్.

– క్రేజీ కల్యాణం సినిమాకు ముందు వేరే వర్కింగ్ టైటిల్ అనుకున్నాం. ఈ సినిమా చేస్తున్న ప్రాసెస్ లో ప్రతీది క్రేజీగా అనిపించాయి. దాంతో మా డైరెక్టర్ క్రేజీ కల్యాణం అని టైటిల్ పెట్టారు. ఇది ఫన్, ఎమోషన్ ఉన్న స్టోరీ. నరేష్ గారు, అఖిల్, తరుణ్ భాస్కర్..ఇలా వీళ్లంతా కాస్టింగ్ లో జాయిన్ అయ్యాక మరింత క్రేజీ ప్రాజెక్ట్ అయ్యింది. ఈ సినిమా కోసం నేను ఇంటెన్స్ ప్రమోషన్స్ చేశాను. పర్సనల్ గా హ్యాపీగా ఉన్నా కాబట్టి అంత ఎంజాయ్ చేస్తూ ప్రమోషన్స్ లో పాల్గొన్నాను. జగన్ మోహన్ రెడ్డి లాంటి క్రేజీ ప్రొడ్యూసర్ లేకుంటే ఈ సినిమా ఇంత బాగా మన ముందుకు వచ్చేది కాదు.

– ఈ సినిమాలో నాకు పెళ్లి అవుతుందా కాదా అనేది తెరపై చూడాలి. ఈ సినిమాలోలా మా ఇంట్లో నా పెళ్లి గురించి ఏమాత్రం ఒత్తిడి లేదు. నీకు ఇష్టమైనప్పుడు



పెళ్లి చేసుకోమనే మా వాళ్లు అంటారు. నాకైతే పెళ్లికి ముందే ఒక బేబిని కనాలనిఉంది. మా కేరళ వివాహ వేడుకల్లో పూర్తిగా శాకాహారమే వడ్డిస్తారు. కానీ తెలంగాణ పెళ్లి వేడుకల్లో కొత్త కల్చర్ తెలుసుకున్నాను. మా కేరళలో ఇప్పుడు పెళ్లి వేడుకల్లో హల్దీ, మెహందీ అని కొత్త కొత్త కల్చర్స్ వస్తున్నాయి గానీ గతంలో ఎంగేజ్ మెంట్ , పెళ్లి ఈ రెండే వేడుకలు జరిపేవారు.

– క్రేజీ కల్యాణం సినిమాలో మా క్యారెక్టర్స్ అన్ని స్ట్రగుల్ పడుతుంటాయి. మా కష్టాలు మీకు కామెడీగా అనిపిస్తాయి. మా పాత్రల ద్వారా, ఆ సందర్భాల ద్వారా ఆర్గానిక్ గా కామెడీ జెనరేట్ అవుతుంటుంది. స్క్రిప్ట్ చెప్పేందుకు వచ్చినప్పుడే డైరెక్టర్ గా బద్రప్పలోని సిన్సియారిటీ, కన్విక్షన్ చూశాను. ఆయన ఈ కథ చెబుతుంటే కొన్ని సార్లు నవ్వొచ్చింది, కొన్ని సీన్స్ కు ఎమోషనల్ అయ్యాను. బాలరాజు పాత్రతో సహా ఆయన కంప్లీట్ స్క్రిప్ట్ చెప్పారు. స్క్రిప్ట్ తో పాటు దర్శకుడిగా బద్రప్ప జెన్యూన్ అప్రోచ్ నచ్చి ఈ సినిమా ఒప్పుకున్నాను. మా మూవీలో తరుణ్ భాస్కర్ చేసిన బాలరాజు క్యారెక్టర్ మనలో ఒకడు, మనం రోజు చూసే లైఫ్ లో నుంచి వచ్చిన పాత్ర అది. ఆ క్యారెక్టర్ లో చాలా ఫన్ ఉంటుంది. మా డైరెక్టర్, ప్రొడ్యూసర్ కూడా కొంతవరకు బాలరాజు లే

– కథలో మా పాత్రలు పరిచయం అయ్యాక పెళ్లికి సంబంధించిన పాయింట్ వస్తుంది. ప్రేక్షకులు కథలోకి వెళ్లేందుకు పెద్దగా సమయం పట్టదు. పెళ్లి అనేది ఇద్దరు కలిసి సంతోషంగా జీవించడానికి చేసుకునేది కానీ అమ్మాయిని ఇంట్లో పని మనిషిని చేసేందుకు కాదు అనేది నా క్యారెక్టర్ కీర్తి ఉద్దేశం. వ్యక్తిగతంగా నా ఒపీనియన్ కూడా అదే. అందుకే ట్రైలర్ లో నేను వంట చేస్తే నువ్వు గిన్నెలు కడగాలి అనే డైలాగ్ పెట్టాం. అఖిల్ టాలెంటెడ్ యాక్టర్. అఖిల్ నటనలో ఎమోషనల్ హానెస్టీ ఉంటుంది, ఎమోషన్స్ ఆర్టిఫిషల్ గా అనిపించవు. కళ్లలో స్పార్క్ ఉంటుంది. ఆ క్వాలిటీస్ అన్నీ ఉదయ్ క్యారెక్టర్ కు కావాలి. కీర్తి స్ట్రిక్ట్ క్యారెక్టర్. ఆ పాత్రకు బ్యాలెన్స్ చేస్తూ సపోర్టివ్ గా ఉంటాడు ఉదయ్. ఈ కథలో కాన్ ఫ్లిక్ట్ కూడా అదే. ఇన్ని పాత్రల మధ్య ఉదయ్ వ్యక్తిత్వం తెలియాలంటే నటుడిగా అఖిల్ లో ఒక ఎమోషనల్ హానెస్టీ కావాలి. అలాంటి పర్ ఫార్మెన్స్ ఇచ్చాడు అఖిల్.

– కొన్ని ప్రాజెక్ట్స్ లో మనం చెప్పేందుకు ఏమీ ఉండదు. వాళ్లు ఇచ్చిన క్యారెక్టర్ చేసుకుని వెళ్లిపోతాం. కానీ క్రేజీ కల్యాణం లాంటి సినిమాలకు నా అభిప్రాయాలు చెప్పి, మాట్లాడుకుని చేసే స్పేస్ ఉంది. డైరెక్టర్ బద్రప్పతో నాకు అనిపించిన ఆలోచనలు షేర్ చేసుకున్నాను. అలాగే నరేష్ గారు, అఖిల్, తరుణ్..ఇలా మేమంతా కలిసి డిస్కస్ చేసుకుని నటించాం. సీన్స్ మరింత బెటర్ గా వచ్చేందుకే ఈ ప్రయత్నమంతా చేశాం. ఈ సినిమాలో తెలంగాణ యాసలో మాట్లాడాను. యాస కోసం ప్రత్యేకంగా వర్క్ షాప్స్ చేయలేదుగానీ డైరెక్టర్ చెప్పేదాన్ని అబ్సర్వ్ చేస్తూ డైలాగ్స్ చెప్పాను.

– నరేష్ గారి లాంటి సీనియర్ తో నటించడం ఎప్పుడూ ఇన్స్ పైర్ చేస్తుంటుంది. ఆయనకు నటన మీద ఉన్న ప్యాషన్ నన్ను చాలా ఇన్స్ పైర్ చేసింది. క్రేజీ కల్యాణంతో మేమొక మంచి సినిమా చేశామనే కాన్ఫిడెన్స్ తో ఉన్నాం. మా పేరెంట్స్ క్రేజీ కల్యాణం సినిమా చూసి చాలా బాగుందని ప్రశంసించారు. తెలుగు భాష రాకున్నా వాళ్లకు సినిమాలోని ఎమోషన్ కనెక్ట్ అయ్యింది. ప్రేక్షకులకు మా సినిమా వాళ్ల ఇంటి కథలా అనిపిస్తుంది. పండుగ సీజన్ లో ఒక క్రేజీ ఫిలిం చూసిన ఫీల్ మీలో కలుగుతుంది.

– నటిగా నేనెప్పుడూ వెర్సటైల్ గా ఉండాలని ప్రయత్నిస్తుంటాను. నా సినిమాలన్నీ ఒకేలా ఉన్నాయని ప్రేక్షకులు అనుకోకూడదు. నా క్యారెక్టర్ చూసే సినిమా పేరు చెప్పాలి. అంత ప్రత్యేకంగా సినిమాలు ఉండేలా సెలెక్ట్ చేసుకుంటాను. క్రేజీ కల్యాణంలో కీర్తి పాత్ర కూడా అలా ప్రత్యేకంగా ప్రేక్షకులకు గుర్తుండిపోతుంది. డబ్బుల కోసం నటించాలనుకోను. ఏదో కొత్తగా ప్రయత్నించాలనే ప్యాషన్ నన్ను నడిపించాలి. ప్రస్తుతం తమిళంలో, మలయాళంలో వరుసగా సినిమాలు చేస్తున్నాను. అవన్నీ పూర్తిగా దేనికది భిన్నమైన చిత్రాలు.

ఘనంగా డైనమిక్ హీరో శ్రీరామ్ “రామభద్రుడు” సినిమా షూటింగ్ ప్రారంభం

జన తెలంగాణ సినిమా

“యంగ్ అండ్ డైనమిక్”, “మా రాముడు అందరివాడు” వంటి పలు హిట్ చిత్రాల్లో హీరోగా నటించిన డైనమిక్ హీరో శ్రీరామ్ తన కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టారు. ఆయన హీరోగా నటిస్తున్న కొత్త సినిమా “రామభద్రుడు” ఈ రోజు ఘనంగా షూటింగ్ ప్రారంభించుకుంది. “రామభద్రుడు” “రామభద్రుడు” శ్రీరామ్ హీరోగా నటిస్తున్న 13వ చిత్రం కావడం విశేషం. ఈ చిత్రానికి మహేష్ భాగ్యరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను దుర్గా వరప్రసాద్ నిర్మిస్తుండగా సుందర్ రాజ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తనికెళ్ల భరణి, అజయ్ ఘోష్, గోల్డ్ రెడ్డి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో 25 కళా సంఘాల అధ్యక్షులు అమరావతి కృష్ణారెడ్డి, శ్రేయ రియల్ ఎస్టేట్ అధినేత బాబు అగస్టీన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి సినిమా బ్యాక్ గ్రౌండ్ లేకుండా హీరోగా తనదైన శైలిలో సినిమా రంగంలో దూసుకుపోతున్న శ్రీరామ్ ను అభినందించారు. “రామభద్రుడు” సినిమా ఘన విజయం సాధించి శ్రీరామ్ కు హీరోగా గొప్ప పేరు తీసుకురావాలని వారు శుభాకాంక్షలు తెలిపారు.

డైనమిక్ హీరో శ్రీరామ్ మాట్లాడుతూ – హీరోగా నన్ను ఆదరిస్తున్న తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. మీ అందరి ఆదరణతో, ప్రేమతో ఈ రోజు మా “రామభద్రుడు” సినిమా షూటింగ్ ప్రారంభించుకున్నాం. మా మూవీ షూటింగ్ ప్రారంభోత్సవానికి అతిథులుగా వచ్చిన 25 కళా సంఘాల అధ్యక్షులు అమరావతి కృష్ణారెడ్డి, శ్రేయ రియల్ ఎస్టేట్ అధినేత బాబు అగస్టీన్ గారికి కృతజ్ఞతలు చెబుతున్నాం.



ప్రేక్షకులు కోరుకునే అన్ని అంశాలున్న మంచి కథతో ఈ సినిమా రూపొందిస్తున్నాం. పేరున్న నటీనటులు, ప్రతిభ గల సాంకేతిక నిపుణులు మా సినిమాకు వర్క్ చేస్తున్నారు. మంచి కంటెంట్ తో వచ్చే ఫిబ్రవరిలో మా “రామభద్రుడు” సినిమాను రిలీజ్ కు తీసుకొస్తాం. అన్నారు.

నటీనటులు – తనికెళ్ల భరణి, అజయ్ ఘోష్, గోల్డ్ రెడ్డి, లక్ష్మణరావు, క్రాంతి, జబర్దస్త్ అప్పారావు, తదితరులు

టెక్నీషియన్స్

ప్రొడక్షన్ మేనేజర్ – రాహుల్ యాదవ

కో డైరెక్టర్స్ – రవీందర్ రెడ్డి

అసిస్టెంట్ డైరెక్టర్ – మనోహర్

మ్యూజిక్ – బొల్లా వెంకటేష్

కో ప్రొడ్యూసర్ – సుందర్ రాజ్

ప్రొడ్యూసర్ – దుర్గా వరప్రసాద్

డైరెక్టర్ –మహేష్ భాగ్యరాజ్

ఘనంగా “జయహో రామానుజ” సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్, ఈ నెల 24న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ

జన తెలంగాణ సినిమా

లయన్ డా. సాయి వెంకట్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా “జయహో రామానుజ”. ఈ చిత్రాన్ని సుదర్శనం ప్రొడక్షన్స్ లో సాయిప్రసన్న, ప్రవల్లిక నిర్మిస్తున్నారు. అమెరికా నటి జో శర్మ హీరోయిన్ గా నటిస్తుండగా..సుమన్, ప్రవల్లిక ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ నెల 24న “జయహో రామానుజ” సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ చిత్ర ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

హీరో, డైరెక్టర్ లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ – సినిమా ఇండస్ట్రీలో పాతికేళ్ల ప్రయాణం నాది. మా మొదటి సినిమా హీరో సుమన్ గారు. ఆయన ఇప్పటికీ అలుపెరుగక సినీ ప్రయాణం చేస్తున్నారు. “జయహో రామానుజ” చిత్రంలో మంచి క్యారెక్టర్ చేశారు. ఆధ్యాత్మిక విప్లవకారుడు రామానుజాచార్యుల జీవిత కథతో ఈ సినిమాను ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి రూపొందించాం. గొప్ప సినిమాలను ప్రజలు తండోపతండాలుగా థియేటర్స్ కు వెళ్లి చూస్తుంటారు. మా సినిమాకు కూడా అలాంటి ఆదరణే దక్కుతుందని నమ్ముతున్నాం. ఈ సినిమాను డబ్బుల కోసం రూపొందించలేదు. రామానుజాచార్యుల వారి గొప్ప కథను ఈ తరం వారికి చూపించాలని ప్రయత్నించాం. టెక్నికల్ గా మంచి క్వాలిటీతో మా సినిమా ప్రేక్షకుల ముందుకు ఈ నెల 24న తీసుకొస్తున్నాం అన్నారు.

నటి, ప్రొడ్యూసర్ ప్రవల్లిక మాట్లాడుతూ – “జయహో రామానుజ” సినిమాను నిర్మించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. అందుకు మా నాన్న గారికి థ్యాంక్స్ చెబుతున్నా. ఈ సినిమాలో నిర్మాణ బాధ్యతల వహిస్తూనే పాటు కృష్ణుడు, నారదుడు, రఘునాథస్వామి పాత్రల్లో నటించాను. ఈ తరం ప్రేక్షకులకు రామానుజాచార్యుల వారి గొప్పదనం తెలియాలి. ఆయన జీవితం నుంచి మనం నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని నమ్మి ఈ సినిమాను నిర్మించాం అన్నారు.

నటుడు సుమన్ మాట్లాడుతూ – ఈ సినిమా గురించి సాయి వెంకట్ గారు చెప్పినప్పుడు చాలా కష్టంతో కూడుకున్న మూవీ కదా అన్నాను. ఆయన మేము ఈ సినిమాను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఆయన చాలా కన్విక్షన్ తో ఈ సినిమాను రూపొందించారు. ఈ సినిమాలో మంచి క్యారెక్టర్ చేసే అవకాశం దక్కింది. మన దేశంలో ఎన్నో మతాలు, కులాలు, వర్గాలు ఉన్నాయి. అయినా మనమంతా కలిసే ఉంటున్నాం. ఈ భావనకు మొదట కృషి చేసింది రామానుజాచార్యులవారు. మనమంతా ఒక్కటే అని ఆయన చెప్పిన గొప్ప మాటలు మనల్ని ఇప్పటికీ ఐక్యంగా నడిపిస్తున్నాయి. ఈ సినిమా మీ ఫ్యామిలీతో కలిసి సంతోషంగా చూడండి. రామానుజాచార్యులవారి గొప్పదనం తెలుసుకోండి అన్నారు.



నటీనటులు -- లయన్ సాయి వెంకట్, జో శర్మ, సుమన్, ప్రవల్లిక అశ్వాపురం వేణుమాధవ్, అప్పం పద్మ, తదితరులు

టెక్నికల్ టీమ్

ప్రెజెంట్స్ : సుదర్శనం హేమలత

బ్యానర్ : సుదర్శనం ప్రొడక్షన్స్

స్టోరీ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్ : లయన్ సాయి వెంకట్

నిర్మాతలు : సుదర్శనం సాయి ప్రసన్న, సుదర్శనం ప్రవల్లిక

పి.ఆర్.ఓ : చందు రమేష్

డ్యూ డేట్‌లో పవర్‌ఫుల్ లాయర్ పాత్రలో విలక్షణ నటుడు సునీల్

జన తెలంగాణ సినిమా

లోమేష్ పుడిపెద్ది హీరోగా, జయశ్రీ హీరోయిన్‌గా, ప్రణీత పట్నాయక్, విజ్ఞానిలు ముఖ్యపాత్రల్లో రూపొందుతున్న చిత్రం ‘డ్యూ డేట్’ వరిష్ స్టూడియోస్ పతాకంపై పవన్ తరిగోపుల, ఏలూరు శ్రీను నిర్మాతలుగా ఆనంద్.కె. దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఇటీవల ఘనంగా పూజా కార్యక్రమాలు జరుపుకున్న సంగతి తెలిసిందే. కాగా ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లో ఏకధాటిగా జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో పలు కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. కాగా ఇటీవల కమెడియన్ కృష్ణభగవాన్ ‘డ్యూ డేట్’ షూటింగ్‌లో జాయిన్ అయిన సంగతి తెలిసిందే. చాలా కాలం విరామం తరువాత కృష్ణ భగవాన్ ఈ చిత్రంలో ఓ మంచి పాత్రను పోషిస్తున్నాడు. ఆయన పాత్ర ప్రేక్షకులకు మంచి వినోదాన్ని పంచుతుంది. కాగా తాజాగా ఈ సినిమా షూటింగ్‌లో నటుడు సునీల్ జాయిన్ అయ్యాడు. ఈ చిత్రంలో సునీల్ ఓ లాయర్ పాత్రలో నటిస్తున్నాడు. ఆయన కెరీర్‌ల్ ఇదొక డిఫరెండ్ పాత్రగా ఎప్పటికీ నిలిచిపోతుంది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ ఈ చిత్రంలో నటుడు సునీల్ పవర్‌ఫుల్ లాయర్ శేఖర్ చంద్రగా కనిపించబోతున్నాడు. ఆయన పాత్ర సినిమా పెద్ద ఎస్సెట్‌గా ఉంటుంది. ప్రజెంట్ బర్నింగ్ ఇష్యూ ఆధారంగా అల్లుకున్న ఈ కమర్షియల్ కోర్ట్ రూమ్ డ్రామా ఆద్యంతం ఎంతో ఆసక్తికరంగా ఉత్కంఠభరితంగా ఉంటుంది. ప్రతి మనిషి, ప్రతి నెలా గుర్తుపెట్టుకునే డ్యూ డేట్ చుట్టు పూర్తి వాణిజ్య అంశాలతో అల్లుకున్న కథ ఇది. టైటిల్ దగ్గర నుంచి సినిమాలోని ప్రతి అంశం ప్రేక్షకులకు కొత్తదనంతో పాటు పూర్తి సంతృప్తిని కలిగించే కథ, కథనాలు ఈ చిత్రంలో ఉంటాయి. ఈ సినిమా ప్రేక్షకులకు ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించడంతో పాటు అందర్ని ఆలోచింపజేస్తుంది. హృదయాలకు హత్తుకుంటుంది’ అన్నారు.



లోమేష్ పుడిపెద్ది, జయశ్రీ, ప్రణీత పట్నాయక్, విజ్ఞాని, సునీల్ కృష్ణ భగవాన్,అక్షర గౌడ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఆర్ట్: జవ్వాది నాయుడు, మాటలు: హరీష్ మీనన్, ఎడిటర్: సత్య గిడుటూరి, డీఓపీ: చెంచు జింక, నిర్మాతలు పవన్ తరిగోపుల, ఏలూరు శ్రీను, దర్శకత్వం: ఆనంద్.కె.

దీపికా పదుకొణె డిమాండ్‌లో తప్పేముంది?: 8 గంటల పనిపై ‘దృశ్యం 3’ నటి

: సినిమా సెట్లో రోజుకు 8 గంటలు మాత్రమే పని అనే డిమాండ్ మరోసారి తెరపైకి వచ్చింది. ప్రముఖ నటి దీపికా పదుకొణె (ణవవజూఅఎఫు ౘూఒబఒశీఅవ) గతంలో ప్రభాస్ సినిమా ‘స్పిరిట్’తో పాటు ‘కల్కి’ సీక్వెల్ నుంచి తప్పుకొన్నప్పుడు దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరిగిన సంగతి తెలిసిందే. 8 గంటల వర్క్ షెడ్యూల్‌కు ఆయా నిర్మాణ సంస్థలు అంగీకరించకపోవడం వల్లే దీపిక వైదొలగినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. తాజాగా ఈ అంశంపై ‘దృశ్యం 3: ది కంక్లూజన్’ నటి ఇషితా దత్తా స్పందిస్తూ దీపికకు మద్దతుగా నిలిచారు. పిల్లలున్నవారికే వర్క్–లైఫ్ బ్యాలెన్స్ ఎంత కష్టమో తెలుస్తుందంటూ ఇద్దరు బిడ్డలకు తల్లైన ఇషితా వ్యాఖ్యానించారు.

“దీపికా పదుకొణె డిమాండ్ సహేతుకమైనదే. రోజుకు 8 గంటలే పని చేయాలా లేక అంతకన్నా ఎక్కువ సమయం కేటాయించాలా అన్నది వ్యక్తిగత ఎంపిక. దానికి నిర్మాణ సంస్థలు అంగీకరించొచ్చు లేదా ‘నో’ చెప్పొచ్చు. కానీ అలా అడగడాన్నే తప్పుగా చిత్రీకరించడం, క్రమబద్ధమైన షెడ్యూల్స్ కోసం అడిగినవారిని విమర్శించడం సరికాదు” అని ఇషితా అన్నారు. గతంలో తాను కూడా చాలా సార్లు ఎక్కువ గంటలు పనిచేశానని, అయితే తల్లయిన తరువాత నిర్మాతలు తన పరిస్థితిని అర్థం చేసుకొని త్వరగానే సెట్ నుంచి పంపించేస్తున్నట్లు ఆమె చెప్పారు.



Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775